ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

సంగారెడ్డి
20
గురువారం 4 జనవరి 2018
బుధవారం ఉష్ణోగ్రతలు – కనిష్ఠం : 15.0 గరిష్ఠం : 29.0

'పరిశ్రమల' కంపునకు మోక్షం



- జిల్లెలవాగు నుంచి ట్యాంకర్లతో తరలిస్తున్న బీడీఎంప
- దిగువ ప్రాంతాలకు కాలుష్యం పారకుండా చర్యలు
- చేపల మృతి.. పీసీబీ కఠిన వైఖరితో పారిశ్రామిక వాడలో నియంత్రణ చర్యలు

4లో

జిల్లెలవాగు సంపు నుంచి వ్యర్థాలను తరలిస్తున్న కూలీలు

సదాశివపేట మండలం వెంకటాపూర్‌లో కరెంట్ షాక్‌తో మరణించిన నర్సింలు కుటుంబానికి

రూ. లక్ష అందజేసిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం
- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

వెంకటాపూర్‌లో కరెంట్ షాక్‌తో మృతిచెందిన రైతు నర్సింలు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

3లో

ప్రసవాలే కాదు.. మిగతా సేవలపైనా దృష్టి పెట్టండి



ఆస్పత్రి సూపరింటెండెంట్‌నుంచి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

- 26వ తేదీ వరకు ఫేస్ లిఫ్టింగ్ పనులు పూర్తిచేయాలి
- 'వెల్‌నెస్' సిబ్బంది సేవలు వినియోగించుకోండి
- ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సూచించిన మాణిక్కరాజ్
- శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది పనితీరుపై కలెక్టర్ ఆరా
- జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కలెక్టర్ కన్నన్ తనిఖీ

5

4లో

నేడు నిజాంసాగర్‌కు సింగూరు జలాలు

- 4 టీఎంసీల విడుదలకు ప్రభుత్వ ఉత్తర్వులు
- దశలవారీగా విడుదల

సంగారెడ్డిలోని డీఈవో కార్యాలయం



- సమగ్ర వివరాల నమోదులో జిల్లా పాఠశాలల వెనుకబాటు
- హెచ్‌ఎంల నిర్లక్ష్యమే కారణం
- 75శాతం మాత్రమే పూర్తి
- రాష్ట్రంలో 15వ స్థానంలో జిల్లా
- 10వ తేదీ వరకు గడువు పెంపు

శాలసిద్ధి.. ఇదేం రీతి?

5లో



వెబ్‌సైట్‌లో పాఠశాలల సమాచారం నమోదు చేస్తున్న టీచర్ (ఫైల్)

పాఠశాలల సంక్షిప్త సమాచారాన్ని సేకరించేందుకు విద్యాశాఖ చేపట్టిన శాలసిద్ధి కార్యక్రమంలో జిల్లా వెనుకబడి పోయింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పూర్తి వివరాలను నిర్దిష్ట గడువులో ఆన్‌లైన్‌లో నమోదుచేయడంలో వెనుకబడిపోయింది. ఫలితంగా జిల్లా మెరుగైన స్థానాన్ని కోల్పోయింది. రాష్ట్రంలో 15వ స్థానంలో నిలిచి పలు విమర్శలు ఎదుర్కొంటున్నది.

ఉద్యోగ పర్వం

పాత పెన్షన్ విధానమే కావాలి

» టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి

మెదక్ అర్బన్, జనవరి 3:



నూతన విధానం పెన్షన్ ఎప్పుడు ప్రారంభించారు..?

2004 సెప్టెంబర్ 1న ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆనాటి నుంచి విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులందరికీ ఈ విధానం వర్తిస్తుంది.

ప్రభుత్వం ఈ విధానం ఎలా అమలు చేస్తోంది.?

ఈ విధానంలో ప్రతీ ఉద్యోగి వేతనం నుంచి నెలనెలా పది శాతం నిధిని కోత విధిస్తుంది. ఈ నిధికి ప్రభుత్వం పది శాతం కలుపుతోంది. ఈ మొత్తాన్ని షేర్ రూపంలో ఇన్వెస్ట్ చేస్తుంది.

సీపీఎస్‌తో జరిగే నష్టమేంటి..?

స్టాక్ మార్కెట్ లావాదేవీలపై ఆధారపడి ఉంటుంది. దీంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతోంది.

ఈ విధానానికి పాత పెన్షన్ విధానానికి మార్పులేమిటి?

సీపీఎస్ విధానంతో పదవీ విరమణ అనంతరం వచ్చే గ్రాట్యుటీ లేదు. మృతి చెందితే కూడా ఏమీ లేదు. పాత పెన్షన్ విధానంలో అయితే పదవీ విరమణ పొందిన ఉద్యోగికి చివరి నెల వేతనం ఎంత వస్తుందో.. అందులో సగం డబ్బు ఉద్యోగికి పెన్షన్ రూపంలో అందుతుంది. గ్రాట్యుటీ సుమారు రూ. 20 లక్షల వరకు వస్తుంది.

భక్తి

కోర్కెలు తీర్చే షిరిడీసాయిబాబా


జంబికుంటలో వెలసిన షిరిడీ సాయిబాబా

మెదక్ అర్బన్, జనవరి 3: జంబికుంటలో వెలసిన షిరిడిసాయిబాబా భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందాడు. చాలా ఏళ్లుగా కోరికలు తీరుస్తూ భక్తుల పూజలు అందుకుంటున్నాడు. బాబాను కొలిస్తే సకల లాభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే బాబా దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. 1989 సంవత్సరంలో దాతల సహకారంతో బాబా ఆలయాన్ని నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతోంది. ఏటా గురుపౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తారు. ప్రతీ గురువారం అన్నదాన కార్యక్రమం చేపడుతారు. దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాకుండా విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయి.

నైపుణ్యానికి చోటేదీ..!

» ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులకు డీఎస్సీలో మొండిచేయి
» 20 ఏళ్లుగా నియామకాలు లేవు
» పోస్టుల కోసం ఎదురుచూపు జిల్లాలో 230 మంది అభ్యర్థులు


డ్రాయింగ్‌పై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మెదక్ అర్బన్, జనవరి 3: ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులకు డీఎస్సీలో మొండిచేయి ఎదురైంది. నోటిఫికేషన్లు రాక చేసిన కోర్సులకు సంబంధించి బయట ఏమి చేయలేక వయస్సు మీద పడుతున్నా వందలాది సంఖ్యలో పోస్టుల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు విద్యార్థులకు చదువుతో పాటు కళలు, అన్ని రంగాల్లో నైపుణ్యాలు ఉండాలన్న ఉద్దేశంతో వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, పీఈటీ టీచర్లను నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి పూర్తి స్థాయిలో అమలు లేకున్నా తూతూ మంత్రంగా సర్వ శిక్షా అభియాన్ కింద పార్ట్ టైం వర్కర్లుగా హైస్కూళ్లల్లో ఆర్ట్, క్రాఫ్ట్ పీఈటీలు విధులు నిర్వర్తిస్తున్నారు. పథకం తీరు ఎలా ఉన్నా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు ప్రవేశపెడుతామని హామీ ఇచ్చారు. రెగ్యులర్ పోస్టుల నియామకం చేపడుతున్నట్లు ప్రకటన చేయడంతో పదో తరగతి, ఇంటర్ చేసిన యువతీ, యువకులు ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లోయర్, హయ్యర్, టీటీసీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేశారు. ఇటీవల టీపీపీఎస్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి కోర్టు తీర్పుతో రద్దు చేసిన డీఎస్సీలో కూడా ఈ పోస్టుల జోలికి రాలేదు. గురుకుల పాఠశాలలో కొద్దిపాటి పోస్టులు వేశారు. ప్రస్తుతం నోటిఫికేషన్ రద్దయినా, తిరిగి వచ్చే నోటిఫికేషన్‌లోనైనా తమకు అవకాశం కల్పించాలని ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులు కోరుతున్నారు.

20 ఏళ్లుగా నియామకాలు లేవు

ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులకు సంబంధించి సుమారు 20 ఏళ్లుగా ప్రభుత్వాలు నియామకాలు చేపట్టలేదు. అప్పట్లో టీటీసీ, ఇతర కోర్సులు చేసిన వారి వయస్సు దాటిపోగా ఈ మధ్యకాలంలో కోర్సులు చేసిన వారు కూడా వయస్సు పైబడుతుందని ఆవేదన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 230 మంది ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అభ్యర్థులు ఉన్నారు. సీఎం ప్రకటనతో ఆశగా కోర్సులు పూర్తి చేస్తే ప్రయోజనం లేకుండా పోయిందని నిరుద్యోగులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం ఎస్ఎస్ఏ కింద ప్రభుత్వ పాఠశాలల్లో పార్ట్ టైం వర్కర్ల పేరుతో పనిచేస్తున్న కొంతమందికి కూడా చాలీచాలనీ వేతనం ఇప్పించి పార్ట్ టైం పేరుతో పూర్తి సమయం చేయించుకుంటున్నారని, వృత్తికి విలువ లేకుండా పోతోందని వారు ఆవేదన చెందుతున్నారు.

ప్రతీ ఏడాది పెరుగుతున్న పోటీ

గతంలో వృత్తి విద్య కోర్సులకు పోటీ తక్కువగా ఉండేది. గత నాలుగేళ్లుగా వందల మంది అభ్యర్థులు లోయర్, హయ్యర్, టీటీసీ, డిప్లొమా, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసుకున్న వారు ఉన్నారు. ప్రతీ ఏటా అభ్యర్థులు పెరగడంతో పాటు గతంలో నుంచి ఉన్న వారి సంఖ్య అధికంగా ఉంది.

వృత్తివిద్య కోర్సులను పాఠశాలల్లో పూర్తి స్థాయిలో అమలు చేసి పోస్టులు కల్పించాలని ప్రస్తుతం ప్రభుత్వ పరిధిలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు కోరుతున్నారు.

పోస్టుల కోసం ఎదురుచూస్తున్నాం



విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం ఉండాలనే ఉద్దేశంతో వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లను నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తివిద్య కోర్సులు ప్రవేశపెడుతామని సీఎం హామీ ఇచ్చారు. నోటిఫికేషన్‌లో మొండిచేయి చూపడంతో మా పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆశతో పోస్టుల కోసం ఎదురుచూస్తున్నా.

– బాలక్రిష్ణ, డ్రాయింగ్ టీచర్

డీఎస్సీలో అవకాశం కల్పించాలి



కళారంగంలో ప్రావీణ్యత ఉండడంతో ఆర్ట్‌లో లోయర్, హయ్యర్, టీటీసీ పూర్తి చేశా. చాలా ఏళ్లుగా నోటిఫికేషన్ పడలేదు. సర్వ శిక్షా అభియాన్‌లో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు వేయడంతో ఆర్ట్ టీచర్‌గా పనిచేస్తున్నా. రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఎదురు చూసాం. ఇప్పుడైనా డీఎస్సీలో మాకు అవకాశం కల్పించాలి.

– రామాంజనేయచారి, ఆర్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

బతుకులు భారం

» సాంకేతికతతో పోటీ పడలేక ఇబ్బందులు
» దుర్భర జీవనం గడుపుతున్న నాయీబ్రాహ్మణులు


క్షౌర వృత్తి చేస్తున్న నాయీ బ్రాహ్మణుడు

మెదక్ అర్బన్, జనవరి 3: కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న నాయీబ్రాహ్మణుల బతుకులు దుర్భరంగా మారాయి. గ్రామ, పట్టణాల్లో ఆదాయం లేక.. సాంకేతికతతో పోటీ పడలేక ఆర్థికంగా ఎదగలేకపోతున్నారు. కులవృత్తిని వదులుకోలేక.. ఇతర ఉపాధి దొరకక ప్రస్తుతం వీరి పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కల తయారైంది. జిల్లాలోని 20 మండలాల్లో 1500లకు పైగా నాయీబ్రాహ్మణుల దుకాణాలు ఉన్నాయి. అందులో అత్యధికంగా మెదక్‌లో ఉన్నాయి. క్షౌరశాలలను అదే సామాజిక వర్గానికి చెందిన వారు నిర్వహిస్తుండడంతో పల్లెటూళ్లలో గతంలో బతుకులు సాఫీగా సాగేవి. గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లను పంచుకొని ఏడాది పొడవునా వారి కుటుంబీకులకు క్షౌర వృత్తిని కొనసాగించేవారు. వీరిలో కొందరు నాయీబ్రాహ్మణుల భార్యలు పురుడు పోసేవారు. అందుకుగానూ ఆయా కుటుంబీకులు వ్యవసాయ పంట చేతికందగానే ఒకేసారి ధాన్యాన్ని ఇచ్చేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దుకాణాలు వెలిసాయి. క్షౌరం చేసే పరికరాలన్నీ ఆధునీకతను అందిపుచ్చుకున్నాయి. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉన్న వీరు సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో వెనుకబడడంతో ఉన్న పరికరాలతోనే సర్దుకుపోతున్నారు. ఈ క్రమంలో వీరికి వచ్చే ఆదాయం కూడా అతి తక్కువగా ఉంటుంది.

దెబ్బతీసిన హెచ్ఐవీ

హెచ్ఐవీ నాయీ బ్రాహ్మణ వృత్తిని బాగా దెబ్బతీసింది. హెచ్ఐవీ భయంతో సెలూన్ షాపుల్లో షేవింగ్ చేసుకునే వారి సంఖ్య క్రమేపీ తగ్గటంతో రాబడి తగ్గిపోయింది. అంతేకాక క్రాపింగ్‌లో వచ్చిన మార్పుల వల్ల తమ పరిస్థితి మరింత దారుణంగా తయారైందని నాయీ బ్రాహ్మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



పదో తరగతి వరకు చదివి ఉద్యోగం రాక ఈ వృత్తిని ఎంచుకున్న, దీనిపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. ఆధునిక పరికరాలను రాయితీ ధరలకు అందించాలి.

–అడివయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు

ఉచితంగా స్థలం ఇవ్వాలి



వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మాకు ఆదాయం అంతంతే. అందులో నుంచినెలకు రూ. 3 వేలు అద్దె చెల్లిస్తున్నాను. ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో దుకాణాలు నెలకొల్పేందుకు ఉచితంగా స్థలాన్ని కేటాయించాలి.

– లక్ష్మణ్, క్షౌర వృత్తిదారుడు

ఇవీ డిమాండ్లు

» ఫ్యాషన్ క్రాపింగ్‌పై శిక్షణ ఇవ్వాలి.
» ఆధునిక పరికరాలను రాయితీ ధరలకు ఇచ్చి సర్కారు ప్రోత్సహించాలి.
» సెలూన్లను ఏర్పాటు చేసుకునేలా పావలా వడ్డీ రుణాలు ఇవ్వాలి.
» పుణ్యక్షేత్రాల్లో క్షౌరం చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
» అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేయాలి.
» లైసెన్స్ ఫీజు, యూజర్ చార్జీలు రద్దు చేయాలి.

తాగునీరు అనుకొని ఫినాయిల్ తాగి వాచ్‌మన్ మృతి



హీరూసింగ్ (ఫైల్)

నారాయణఖేడ్, జనవరి 3: తాగునీరు అనుకొని రాత్రి సమయంలో ఫినాయిల్‌ను తాగి ఎంపీపీ నైట్ వాచ్‌మన్ మృతి చెందాడు. ఎస్ఐ నరేందర్ బుధవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కిషన్ నాయక్ తండాకు చెందిన హీరూసింగ్ నారాయణఖేడ్ ఎంపీపీలో రాత్రి వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 1న తెల్లవారు జామున ఛాతిలో నొప్పి రావడంతో తన తండాలోని సొంతింటి వాకిట్లో కూర్చున్నాడు. అనంతరం కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇంటి ఆవరణలో ఉన్న మరుగుదొడ్డి వద్దకు వెళ్లగా దాహం వెయ్యడంతో పక్కనే ఉన్న ఫినాయిల్ సీసాను తీసుకొని తాగునీరుగా భావించి తాగాడు. అనంతరం వాంతులు చేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చినప్పటికీ స్థానిక వైద్యులు సూచనకు మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తరలించారన్నారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని, మృతుడి భార్య హీరి బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉంటారని తెలిపారు. ఎంపీపీ కార్యాలయంలో నైట్ వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ హీరూసింగ్ మృతి చెందడం పట్ల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో బాలయ్య సంతాపం ప్రకటించారు. మృతుడి అంత్యక్రియల కోసం ఎంపీపీ ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎంపీపీ నైట్ వాచ్‌మన్ హీరూసింగ్ మృతి చెందడం పట్ల ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంబాదాస్, ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, కోశాధికారి శ్రీనివాస్, స్థానిక బాధ్యులు సిరాజ్, అంజయ్య, లంబాడ సంఘం నాయకులు కిషన్ నాయక్, తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నారాయణఖేడ్, జనవరి 3: నారాయణఖేడ్ పట్టణంలోని నెహ్రూ నగర్ సమీపంలో బుధవారం తృటిలో ప్రమాద తప్పింది. నారాయణఖేడ్ నుంచి కంగ్టికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను రాసుకుంటూ వెళ్తుండడంతో ప్రమాదాన్ని పసి గట్టిన ఆటోలోని ప్రయాణికులు అరవడంతో బస్సును డ్రైవర్ నిలిపివేశాడు. దీంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. నెహ్రూనగర్‌లో ఇరుకైన రోడ్డు ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంది.

డబ్బులు అందక రైతుల బేజారు

- కార్యాలయం చుట్టూ తిరిగి వేసారిపోతున్న రైతులు
- చేతులెత్తేస్తున్న మార్కెటింగ్ అధికారులు

జహీరాబాద్, జనవరి 3: ఆరుగాలం కష్టపడి పంటను పండించే అన్నదాతకు అమ్ముకోవడం సమస్యగా మారిన నేపథ్యంలో ప్రభుత్వమే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఏఎంసీ పర్యవేక్షణలో మార్క్‌ఫెడ్, నాఫెడ్, ఆయిల్‌ఫెడ్, ఐకేపీ సంస్థలు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చాయి. అందులో బాగంగా జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల్లోని ధాన్యాన్ని రైతులు జహీరాబాద్ మార్కెట్లో అమ్మకానికి తీసుకువచ్చారు. మార్కెట్లో దళారుల చేతుల్లో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే మద్ధతు ధర నిర్ణయించి కొనుగోలు చేసింది. రైతులు కూడా మద్దతు ధర లభిస్తుందని బావించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకే తీసుకు వచ్చారు. మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో డబ్బులు వస్తాయని ఆశించి ధాన్యాన్ని తీసుకువచ్చి అమ్మకాలు చేపట్టినప్పటికీ బిల్లులు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు ధాన్యాన్ని దళారుల చెంతకు తరలించగా మరికొందరు ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికే తరలించారు. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే తరలించినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు రాక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

51,600 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వార పెసర్లు, మినుములు, సోయా, మొక్కజొన్నలను రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసింది. డివిజన్‌లో 2,758 మంది రైతుల వద్ద 51,600 క్వింటాళ్ల వివిధ ధాన్యాన్ని ఆయా విభాగాలకు చెందిన అధికారులు కొనుగోలు చేశారు. అందులో భాగంగా పెసర్లు, మినుములను సొసైటీల ద్వార కొనుగోలు చేయగా, సోయలను అయిల్ ఫెడ్‌లకు చెందిన వారు, మొక్కజొన్నలను ఐకేసీ అధికారులు కొనుగోలు చేశారు. పెసర్లు 1105 మంది రైతుల వద్ద 8,270 క్వింటాళ్ళు కొనుగోలు చేయగా ఇంకా రూ.10 లక్షల మేర రైతులకు చెల్లించాల్సి ఉందని, 645 మంది రైతుల వద్ద 8వేల పై చిలుకు క్వింటాళ్ల మినుములను మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేశారు సుమారు రూ 3కోట్లు విలువ చేసే మినుములను కొనుగోలు చేయగా వాటికి సంబందించి రూ. కోటి వరకు రైతులకు అందజేశారు. అలాగే 450మంది రైతుల వద్ద 6700 క్వింటాళ్ల సోయాలను ఆయిల్‌ఫెడ్ వారు కొనుగోలు చేశారు. వాటికి సంబందించి రైతులకు రెండు కోట్ల రూపాయల మేర నగదు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.57లక్షలను మాత్రమే ఇచ్చామని అధికారులు వివరించారు. అలాగే 549 మంది



జహీరాబాద్ మార్కెట్‌లోకి తీసుకువచ్చిన మొక్కజొన్నలు

రైతుల వద్ద 29వేల క్వింటాళ్ల మొక్కజొన్నలను ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. మొక్కజొన్నలకు సంబంధించి ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో రైతులు మార్కెట్ కార్యాలయం చుట్టూ తిరుగుతునే ఉన్నారు. తామేమి చేయలేమని, కోనుగోలు చేసిన అధికారులతో జహీరాబాద్ మార్కెట్ కార్యదర్శి దామోదర్ ఫోన్ ద్వార తెలుసుకుంటూ రైతులకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నెలరోజులు గడిచినా డబ్బులు అందలేదు



జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు 58 క్వింటాళ్ల మొక్కజొన్నలను మార్కెట్‌కు తీసుకువచ్చి నెలరోజుల కంటే ఎక్కువే అయ్యింది, ఇప్పటివరకు బిల్లులు ఇవ్వడంలేదు. డబ్బులు ఖాతాలో వేస్తామన్నారు. ఇంతవరకు రాలేదని ఇప్పుడు అడిగితే ఖాతా నెంబరును తప్పుగా రాసుకున్నామని చెబుతున్నారు. కార్యాలయం చుట్టుతిరిగి విసిగెత్తాను.

—వీరసంగప్ప, గోపన్‌పల్లి

కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది



జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్లో మద్దతు ధర వస్తుందని భావించి తాను పండించిన 70 క్వింటాళ్ల సోయాలను అయిల్‌ఫెడ్ అధికారులకు అమ్మాను. దళారుల చేతుల్లో నష్టపోకూడదని భావించి ఎక్కువగా వస్తున్నాయని ఆశించి వేస్తే సమస్య తయారైంది. డబ్బుల కొసం మార్కెట్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుంది.

—అఫ్జల్‌బాబా, మాజీసర్పంచ్ కవేలి

ప్రమాదంలో ఏఎస్ఐకి గాయాలు

నారాయణఖేడ్, జనవరి 3: నారాయణఖేడ్ పట్టణ శివార్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రేగోడు ఏఎస్ఐ నారాయణకు స్వల్ప గాయాలు అయ్యాయి. రేగోడులో విధులు నిర్వహిస్తున్న నారాయణ నారాయణ ఖేడ్‌లో నివాసం ఉంటున్నాడు. ఆయన రేగోడుకు కారులో వెళ్తుండగా ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తి అడ్డంగా రావడంతో ఆయనను ప్రమాదం నుంచి తప్పించే యత్నంలో ఆయన కారు చెట్టుకు ఢీ కొనడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

జిన్నారం, జనవరి 3: జిన్నారం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. జిన్నారం శివారులోని ఎస్టీ గురుకుల పాఠశాల వద్ద మంగళవారం రాత్రి 10 గంటలకు ప్రధాన రహదారిపై జరిగిన ప్రమాదంలో బైక్‌ను డస్టర్ వెహికల్ ఢీ కొట్టడంతో గుమ్మడిదలకు చెందిన సత్తారం యాదగిరి, బదేపురం యాదగిరి తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరు కొడకంచి నుంచి జిన్నారం వైపు, డస్టర్ వాహనం జిన్నారం నుంచి పటాన్‌చెరు వైపు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఇందులో ఒకరి కాళ్లు విరిగాయి. ప్రమాద తీవ్రతకు డస్టర్ వాహనంలోని బెలూన్స్ తెరుచుకున్నాయి. ఘటనా స్థలాన్ని జిన్నారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి కేసు నమోదు చేశారు

జడ్పీ చైర్‌పర్సన్ గెస్ట్‌హౌస్‌లో మందు పార్టీ

- 10 మంది ఉద్యోగులకు చార్జి మెమోలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి): సంగారెడ్డిలోని ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం సిబ్బంది మందు పార్టీ చేసుకోవడం చర్చనీయాంశమైంది. అనుమతి లేకుండా గెస్ట్‌హౌస్‌ను తెరిచిన సిబ్బంది మందు పార్టీ చేసుకోవడంపై చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మందు పార్టీలో పాల్గొన్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె సీఈవోకు సూచించారు. విచారణ జరిపిన సీఈవో రవి పది మంది ఉద్యోగులకు చార్జి మెమో ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ ఎక్కువగా నర్సాపూర్‌లోని తన సొంత ఇంట్లో ఉంటారు. అధికారిక కార్యకలాపాల నిమిత్తం సంగారెడ్డికి వచ్చినప్పుడే ఈ గెస్ట్‌హౌస్‌లో ఉంటారు. ఆమె లేని సమయాల్లో గెస్ట్‌హౌస్‌కు తాళం వేసి ఉంటుంది. అయితే జడ్పీలో పని చేసే జూనియర్ అసిస్టెంట్ ఒకరి జన్మదినం సందర్భంగా మంగళవారం రాత్రి చైర్‌పర్సన్ గెస్ట్‌హౌస్‌లో సిబ్బంది మందు పార్టీ చేసుకున్నారు. ఈ విషయం బుధవారం వెలుగులోకి రావడం అధికార, ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపింది. దీంతో చైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు సీఈవో రవి మందు పార్టీలో పాల్గొన్న ఉద్యోగులను విడివిడిగా విచారించారు. అనంతరం పది మంది ఉద్యోగులకు చార్జి మెమోలు ఇచ్చారు. వారిలో సూపరింటెండెంట్లు రంగాచార్యులు, మనోజ్‌కుమార్, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, జిల్లా శిక్షణా మేనేజర్, కార్యాలయ సబార్డినేటర్లు ఉన్నారు.



జడ్పీ చైర్‌పర్సన్ గెస్ట్‌హౌస్

విద్యుదాఘాతంతో మరణించిన నర్సింలు కుటుంబానికి

రూ. లక్ష అందజేసిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం
- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

సదాశివపేట, జనవరి 3: సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన కూరగాయల నర్సింలు (35) కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా తనవంతుగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లక్ష రూపాయలను మృతుడి భార్య జ్యోతికి అందజేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ ప్రమాదం జరిగి నర్సింలు మృతి చెందాడని ఆరోపించారు. అత్యంత ప్రమాదకరమైన 11 కె.వి. విద్యుత్ వైర్లు తెగిపడడం విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణా లోపానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలు ప్రమాదకర పరిస్థితుల్లో కిందకు వేలాడుతూ ఉండడం వాటిని అధికారులు పట్టించుకోకపోవడం టీఆర్ఎస్ పాలనలో సర్వసాధారణంగా మారిందన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జగ్గారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మగ్దుంపాటిల్, జడ్పీటీసీ వై.సంగమేశ్వర్, సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు నిజాంసాగర్‌కు 4 టీఎంసీల సింగూరు జలాలు

- దశలవారీగా విడుదల

పుల్‌కల్, జనవరి 3: నిజాంసాగర్ ఆయకట్టు పరిరక్షణకు సింగూరు జలాలను విడుదల చేయనున్నారు. యాసంగి సీజన్ దృష్ట్యా 4 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలనున్నారు. రోజుకు 0.35 టీఎంసీల చొప్పున దశలవారీగా నీటిని విడుదల చేస్తామని నీటి పారుదల శాఖ ఈఈ రాములు తెలిపారు. సింగూరు జలాలు విడుదల చేస్తున్నందున మంజీరానది తీర ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవెద్దన్నారు. ఈ విషయాన్ని నదీ పరీవాహక ప్రాంత గ్రామాల్లో దండోరా వేయిస్తామని ఆయన తెలిపారు.

సైన్స్ కేంద్రంలో ఉర్దూ మీడియం విద్యార్థులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 3: సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రాన్ని బుధవారం ఉర్దూ మీడియం విద్యార్థులు సందర్శించారు. జహీరాబాద్‌లోని టూబీ ఘడి ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కేంద్రాన్ని సందర్శించి సైన్స్‌లో మెలకువలు తెలుసుకున్నారు. జిల్లా సైన్స్ అధికారి విజయ్‌కుమార్ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. వారం రోజుల పాటు ఉర్దూ మీడియం విద్యార్థులకు జిల్లా సైన్స్ కేంద్రంలో మెలకువలు నేర్పనున్నామని ఆయన పేర్కొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థితికి

- సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి

రామచంద్రాపురం, జనవరి 3: క్రమ శిక్షణతో కూడిన అభ్యాసం ఉన్నత స్థితికి చేరుస్తుందని రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు, తెల్లాపూర్ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కుంపూలో ఉత్తమ ప్రతిభ కనబర్చి చాంపియన్ షిప్ ను గెలుచుకున్న తెల్లాపూర్ గ్రామానికి చెందిన బి.మానసను బుధవారం సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలమన్నారు. పిల్లలు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు బాబ్జీ, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, నాయకులు జి.సాగర్, సత్తయ్య, గట్టుపల్లి విష్ణు, గద్దర్ నర్సింహ, కవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడల్లో భారీగా జలదోపిడీ

- వందల ట్యాంకర్లతో తరలింపు
- నిత్యం రూ.50 లక్షల విలువైన నీటి చౌర్యం
- అడుగంటుతున్న భూ గర్భజలాలు
- కోట్ల రూపాయల దందాగా మారిన అక్రమ వ్యాపారం


మంత్రికుంట సమీపంలో ట్యాంకర్‌లోకి నీరు ఎక్కిస్తున్న దృశ్యం

జిన్నారం, జనవరి 1: మండల పారిశ్రామికవాడల్లో జల దోపిడీ ఇష్టారాజ్యంగా సాగుతోంది. పారిశ్రామిక ప్రాంత శివారు గ్రామాల నుంచి పరిశ్రమలు, పట్టణ శివారు ప్రాంతానికి నిత్యం వందల ట్యాంకర్లతో నీటిని తరలిస్తున్నా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. గత ఏడాది కురిసిన వర్షాలకు పెరిగిన భూగర్భజలాల మట్టాలు జల దోపిడీతో భారీ స్థాయిలో పడిపోతుండగా.. గ్రామాలకు తాగు, సాగు నీటి ఇక్కట్లు మొదలయ్యాయి.

సిరులు కురిపిస్తున్న దందా

ఉమ్మడి జిన్నారం మండలంలోని తొమ్మిది గ్రామం పంచాయతీల పరిధిలో పరిశ్రమలు ఉన్నాయి. వీటికి నీటిని సరఫరా చేసే దందా దినదినాభివృద్ధి చెందుతోంది. మండలంలో 350 పరిశ్రమలకు గాను 80 శాతం రసాయన పరిశ్రమలే ఉండగా.. వీటిలో తయారయ్యే చేసే రసాయనాల కోసం నిత్యం కోట్లాది లీటర్ల నీరు అవసరం ఉంటుంది. ఆయా పరిశ్రమలు, పారిశ్రామిక ప్రాంతంలోని భూగర్భజలాలు కాలుష్యమయం కావటంతో ఆ నీటిలో టీడీఎస్ శాతం అధికంగా ఉండి ఉత్పాదనలకు పనికిరావు. దీంతో ఇతర గ్రామాల నుంచి నీటిని తరలించి అమ్ముకునే వ్యాపారానికి కొందరు తెర తీశారు. ప్రస్తుతం ఉమ్మడి మండలంలో 450 వరకు ట్యాంకర్లు, ట్రాక్టర్లు నిత్యం పరిశ్రమలకు అక్రమంగా నీరు సరఫరా చేస్తున్నాయి. ఒక్కో ట్యాంకర్‌కు రూ.1500, ట్రాక్టర్ ట్యాంకర్‌కు రూ.450 వరకు పరిశ్రమల వారు చెల్లిస్తున్నారు. ఈ లెక్కన నిత్యం మండలంలో రూ.50 లక్షలకు పైగానే నీటి దందా నడుస్తోంది. ఇందులో అధికారులకు కొంత మట్టజెప్పి ఆక్రమార్కులు యథేచ్ఛగా తమ పని కానిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వాల్టా చట్టం ప్రకారం నీటి తరలింపు, వ్యాపారం నేరం. మండలంలో పగలు, రాత్రి తేడా లేకుండా బహిరంగంగానే నీటి వ్యాపారం సాగుతున్నా అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ప్రతి గ్రామంలో గ్రామ సహాయకులు, వీఆర్‌వోలున్నా ఈ వ్యవహారం కనిపించక పోవటం గమనార్హం. కొన్నేళ్లుగా నీటి తరలింపు నగర శివారు ప్రాంతాలకు వ్యాపించింది. బాచుపల్లి, కేపీహెచ్‌బీ, ప్రగతినగర్, మియాపూర్, జేఎన్‌టీయూ ప్రాంతాల్లో నీటి సమస్య కారణంగా ఇక్కడి నుంచి ట్యాంకర్లలో తరలిస్తున్నారు. ఇందుకోసం మండల శివారు గ్రామాల పంట పొలాలు, ఇతర ప్రాంతాల్లో బోర్లు వేసి నీటి నిల్వ కోసం గుంతలు తవ్వించారు. కొన్ని చోట్ల ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారు. ఇటీవల వేసిన రెండు లైన్ల బీటీ రహదారులు ట్యాంకర్ల రాకపోకలతో దెబ్బతింటున్నాయి. ప్రస్తుతం గడ్డపోతారం, కాజీపల్లి, బొల్లారం శివారుల్లో చాలా చోట్ల నీటి అక్రమ వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ దందాలో స్థానిక నాయకులే అధికంగా ఉన్నారు. ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు నిత్యం ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నారు. ఓవైపు నానాటికీ భూగర్భ నీటి మట్టాలు తగ్గిపోతుండగా, ఉన్న కాస్త వనరులను అక్రమార్కులు తోడేస్తుండడంతో స్థానిక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమలకు ప్రత్యేక నీటి కేటాయింపుల వ్యవస్థను ఏర్పాటు చేసి, ఈ అక్రమ దందాను అరికట్టాలని మండలవాసులు డిమాండ్ చేస్తున్నారు.

ఎట్టకేలకు పరిశ్రమల వ్యర్థాలు తరలింపు

- జిల్లెలవాగు నుంచి ట్యాంర్లతో తరలిస్తున్న బీడీఎంఏ
- దిగువ ప్రాంతాలకు కాలుష్యజలాలు వెళ్లకుండా చర్యలు
- చేపల మృతి, పీసీబీ కఠిన వైఖరితో పారిశ్రామికవాడలో నియంత్రణ చర్యలు

జిన్నారం, జనవరి 3: పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణకు పీసీబీ చేపట్టిన కఠిన చర్యలతో కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి. ఏళ్ల తరబడి కాలుష్య వ్యర్థాల మయమైన గడ్డపోతారం, కాజీపల్లి పారిశ్రామికవాడల మధ్యనున్న జిల్లెలవాగు సంప్‌లోని రసాయన వ్యర్థాలను శుద్ధీకరణ కేంద్రాలకు తరలిస్తున్నారు. స్థానిక బల్క్ డ్రగ్స్ మాన్యుఫ్యాక్చర్ అసోసియేషన్ (బీడీఎంఏ) ఆధ్వర్యంలో వ్యర్థాల తరలింపు కొనసాగుతోంది.

పీసీబీ కఠిన వైఖరితో మారిన తీరు

మండల పారిశ్రామికవాడల్లో కాలుష్యం తీరుపై పీసీబీ ఇటీవల అవలంబిస్తున్న కఠిన వైఖరితో పారిశ్రామికవేత్తలు, అక్రమార్కుల తీరులో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గడ్డపోతారం, కాజీపల్లి పారిశ్రామికవాడల మధ్య రసాయన పరిశ్రమల వ్యర్థాలు దిగువ ప్రాంతాలకు వెళ్లకుండా నిర్మించిన జిల్లెలవాగు సంప్‌లో నిండిన వ్యర్థాల తరలింపుపై ఇన్నాళ్లు నిర్లక్ష్య వైఖరి ఉండేది. ఈ సంప్‌లో చేరిన రసాయనాలను నిర్దేశిత సమయంలో శుద్ధీకరణ కేంద్రాలకు తరలించాలి.

అయితే.. పరిశ్రమల సమాఖ్య స్పందికపోవటంతో ప్రతి వర్షా కాలంలో కాలుష్య జలాలు దిగువ ప్రాంతాలకు పారేవి. మూడు నెలల కిందట రెండు పారిశ్రామిక వాడల నుంచి వెలువడిన వ్యర్థాలు సంప్‌లో చేరి అక్కడి నుంచి దిగువనున్న గండిగూడెం చెరువులోకి చేరడంతో భారీగా చేపలు మరణించాని సంగతి తెలిసిందే. ఈ ఘటన తీవ్రంగా మారి ఏకంగా నష్టపరిహారం కింద రూ.1.3కోట్లను పరిశ్రమల నుంచి పీసీబీ రాబట్టడంతో సెగ తగిలింది. ఇన్నాళ్లు వ్యర్థాల తరలింపునకు ముందుకురాని బీడీఎంఏనే స్వయంగా ఇక్కడి వ్యర్థాలను జీడిమెట్లలోని శుద్ధీకరణ కేంద్రానికి పంపుతోంది. వారం రోజులుగా ఈ పనులు చేపట్టారు. భవిష్యత్‌లో ఈ సంప్‌లోకి రసాయనాలు చేరకుండా.. జిల్లెలవాగు నుంచే సేకరించటం లేదా సంప్‌లో చేరినా దిగువ ప్రాంతాలకు ప్రవహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సమాఖ్య పర్యవేక్షకుడు శ్రీధర్ తెలిపారు.

ప్రతి రోజు 6 ట్యాంకర్ల వ్యర్థాలు సంప్‌లోకి చేరటంతో ఈ ప్రాంతంలో తీవ్ర వాయు కాలుష్యం ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. కాలుష్య జలాలను నిత్యం తరళించే ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీద ఏళ్ల తరబడి వ్యర్థాల తరళింపులో నిర్లక్ష్యం చేసిన పరిశ్రమల సమాఖ్య, కట్టడి కోసం ముందుకు రావటంతో పారిశ్రామిక వాడలలో కాలుష్య తీవ్రత కొంత తగ్గినా.. స్వియ నియంత్రణతోనే పూర్తిగా సమస్య పరిష్కారం అవుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు అంటున్నారు.


సంపులోకి చేరకుండానే వ్యర్థాల సేకరణ

'మంజీర'లో పడిపోతున్న నీటి మట్టం

- సింగూరు నుంచి దిగువ ప్రాంతానికి ఇష్టారీతిగా విడుదల
- ఆందోళన చెందుతున్న పరీవాహక ప్రాంత ప్రజలు

నారాయణఖేడ్, జనవరి 3: మంజీరా నదిలో రోజురోజుకు నీటి మట్టం పడిపోతోంది. దీంత పరీవాహక గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఇది జీవ నదిగా పేరుగాంచినా ఎగువన కర్ణాటకలో మంజీరాపై చిన్నచిన్న ప్రాజెక్టులు కట్టడంతో ఈ ప్రాంతానికి ఆశించిన స్థాయిలో నీరు రాక చేరకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా స్థానిక నీటి వనరుల పైనే మంజీరా ఆధార పడుతుంది. గత ఏడాది ఈ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో మంజీరాలోకి పుష్కలంగా నీరు చేరింది. దీంతో మంజీరాను ఆసరాగా చేసుకొని నిర్మించిన సింగూరు ప్రాజెక్టులోకి పుష్కలంగా నీరు చేరింది. అనేక దఫాలు ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతానికి నీటిని వదిలారు. అయినప్పటికీ ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు ఉండడంతో తమ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని ఈ ప్రాంతవాసులు భావించారు. ప్రభుత్వం ఇటీవల సింగూరు నుంచి 15 టీఎంసీల నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వదలడంతో చలికాలంలోనే వేసవిని తలపించేలా మంజీరాలో రోజురోజుకు నీటి మట్టం తగ్గుతూ వస్తుంది. ఈ నది నాగల్‌గిద్ద మండలం గౌడ్‌గాం జనవాడ వద్ద సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశించి సంగారెడ్డితో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో 96 కిలోమీటర్లు ప్రవహించి, కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ వద్దకు చేరుతుంది. సింగూరు ప్రాజెక్టు నిర్మాణంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో వేలాది ఎకరాల భూములు, అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంతో మంజీరాలో ఎప్పుడూ నీటి నిల్వ ఉండడంతో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని ప్రజలు భావించారు. బ్యాక్ వాటర్‌తో భూములను కూడా సాగు చేసుకోవచ్చని భావించినప్పటికీ ప్రభుత్వం నీటిని దిగువ ప్రాంతానికి వదులుతుండడంతో నీటి మట్టం తగ్గుతోందని, భూగర్భజలాలు అడుగంటుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. తాజాగా ఆందోల్ నియోజకవర్గంలోని 37 వేల ఎకరాలకు వరి సాగుకు నీటిని సింగూరు నుంచి వదులాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మంజీరాలో నీరు మరింత అడుగంటనుందని పలువురు పేర్కొన్నారు. దిగువ ప్రాంతాలకు ఇదే విధంగా నీటిని వదులుతుంటే ఈసారి వేసవిలోనూ రెండు సంవత్సరాల క్రితం పరిస్థితే ఏర్పడుతుందని, ప్రభుత్వం సింగూరు నుంచి దిగువ ప్రాంతానికి నీటిని వదలడం మానుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


మంజీరా నదిలో తగ్గిన నీటి మట్టం

శాలసిద్ధి.. ఇదేం రీతి?

- సమగ్ర వివరాల నమోదులో జిల్లా పాఠశాలల వెనుకబాటు
- హెచ్‌ఎంల నిర్లక్ష్యమే కారణం
- 75శాతం మాత్రమే పూర్తి
- రాష్ట్రంలో 15వ స్థానంలో జిల్లా
- 10వ తేదీ వరకు గడువు పెంపు

సంగారెడ్డి అర్బన్, జనవరి 3 : పాఠశాలల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు పాఠశాల విద్యాశాఖ చేపట్టిన శాలసిద్ధి కార్యక్రమంలో జిల్లా వెనుకబడి పోయింది. జిల్లాలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిర్ధిష్ట గడువులో వివరాలు అందజేయని ఫలితంగా జిల్లా మెరుగైన స్థానాన్ని కోల్పోయింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 15వ స్థానంలో నిలవడం పలు విమర్శలకు తావిస్తున్నది. నవంబర్ 1న ప్రారంభమైన కార్యక్రమం పాఠశాలల వివరాల సేకరణలో ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదు. ఈ గడువును డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగించి వందశాతం పూర్తి చేయాలని విద్యాశాఖ సూచించింది. అయినా జిల్లాలో 75శాతం మాత్రమే సంబంధిత వెబ్ సైట్‌లో వివరాలను నిక్షిప్తం చేశారు. తిరిగి ఈ గడువును ఈనెల 10వ తేదీ వరకు పొడిగించారు.



పాఠశాలల సమాచారాన్ని శాలసిద్ధి వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)

పాఠశాలల పూర్తి సమాచారం నిక్షిప్తం

పాఠశాలల పూర్తి సమాచారం తెలుసుకునేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ శాలసిద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, మదరసాలు, కేంద్రప్రభుత్వ పాఠశాలల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయనుంది. యూడైస్ కోడ్ ఉన్న ప్రతి పాఠశాల పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించింది. ఏడు కీలకమైన ప్రమాణాలతో సమస్త సమాచారం పొందుపర్చాలని ప్రొఫార్మాను తయారు చేసింది. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.శాలసిద్ధి. ఓఆర్‌జీ అనే వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాలని సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించింది. పాఠశాలకు అవసరమైన వనరులు, వాటి అవసరాల వినియోగం, బోధనాభ్యాసం, విద్యార్థుల ప్రగతి, సాధన, అభివృద్ధి, ఉపాధ్యాయుల సంఖ్య పనితీరు, అటెండెన్స్, ఆరోగ్యం, భద్రత తదితర అంశాలను ప్రొఫార్మాలో పొందు పర్చాల్సి ఉంది. పాఠశాల వివరాల నమోదు బాధ్యత పూర్తిగా హెచ్‌ఎంలదే. వెబ్‌సైట్‌లో నమోదు చేసిన పాఠశాల పూర్తి సమాచారాన్ని ఎవరైనా ఎక్కడి నుంచైనా పాఠశాల స్థితిగతులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇంటర్ కళాశాలలు కూడా ఈవెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉన్నా ఆ ప్రక్రియ కళాశాలలో ఇంకా ప్రారంభం కాలేదు.



సంగారెడ్డిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

జిల్లా వెనుకబాటు

శాలసిద్ధి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయకుండా పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కొరవడ్డాయని, వాటి బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఆయా పాఠశాలలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాలని భావిస్తోంది. ఏఏ పాఠశాలల్లో ఎలాంటి వనరులున్నాయి.విద్యార్థులకు అవసరమైనవి ఉన్నాయా లేదా? ఉంటే ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటి? ఉపాధ్యాయుల బోధన తీరు ఎలా ఉంది. విద్యార్థుల బోధన పరిస్థితి అనే విషయాలను ఆరా తీస్తోంది. అయితే జిల్లాలో ఈ వివరాల సేకరణలో జాప్యంతో సకాలంలో సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు నిక్షిప్తం చేయలేకపోతున్నారు. జిల్లాలోని కల్హేర్, మనూర్, నారాయణఖేడ్, సదాశివపేట, సంగారెడ్డి ప్రాంతాల్లో ఈ జాప్యం ఎక్కువగా ఉంది. సింగిల్ టీచర్, విద్యా వలంటీర్ మాత్రమే ఉన్న పాఠశాలల్లో కూడా సమాచారం నిక్షిప్తంపై ఆలస్యం జరుగుతుంది. కొందరు ప్రధానోపాధ్యాయులు ఇంటర్నెట్ సేవలు లేకపోవడంతో వివరాలు నమోదు చేయలేక పోతున్నామని మొండికేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,774 పాఠశాలలో 1,326 పాఠశాలలు మాత్రమే వెబ్‌సైట్‌లో సమస్త వివరాలు పొందుపర్చగా, 177 పాఠశాలలు వివరాలు నమోదు ప్రారంభించలేదని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి జిల్లా 75 శాతం మాత్రమే వివరాలు నమోదు చేసి రాష్ట్రంలో 15వ స్థానానికే జిల్లా పరిమితమయింది. రెండు సార్లు గడువు పెంచినప్పటికీ వివరాల సేకరణ జిల్లాలో కొలిక్కిరావడం లేదు. జనవరి 10వ తేదీ లోపు జిల్లా సమగ్ర సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తేనే బడుల బాగుకు అవసరమైన నిధులు వచ్చే ఆస్కారముందని తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా ప్రధానోపాధ్యాయులు చొరవచూపాల్సిన అవసరం ఉంది.

గడువులోగా పూర్తిచేయని హెచ్‌ఎంలపై చర్యలు

–విజయకుమారి, డీఈవో, సంగారెడ్డి



పాఠశాలల సమగ్ర సమాచారం శాలసిద్ధి వెబ్‌సైట్‌లో గడువులోగా నమోదు చేయని హెచ్‌ఎం, కాంప్లెక్స్ హెచ్‌ఎంలపై చర్యలుంటాయి. ఎంఐఎస్ కోఆర్డినేటర్, సీఆర్పీలపై హెచ్‌ఎంలు ఆధారపడడం సరైంది కాదు. వివరాల నమోదు బాధ్యత పూర్తిగా హెచ్‌ఎంలదే. సాంకేతిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు వెనుకబడి ఉన్నారు. కచ్చితంగా వివరాలు నమోదు చేయాలి. వివరాలు నమోదు చేయని పాఠశాలలు ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ కోల్పోతాయి.

ప్రసవాలే కాదు.. మిగతా సేవలపైనా దృష్టి పెట్టండి

- 26వ తేదీ వరకు ఫేస్ లిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలి
- 'వెల్‌నెస్' సిబ్బంది సేవలు వినియోగించుకోండి
- ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సూచించిన మాణిక్కరాజ్
- శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది పనితీరుపై కలెక్టర్ ఆరా
- జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కలెక్టర్ కన్నన్ తనిఖీ



జిల్లా కేంద్ర ఆస్పత్రి ఎన్‌సీహెచ్ భవనంలో గర్భిణితో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్కరాజ్

సంగారెడ్డి అర్బన్, జనవరి 3: సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిని బుధవారం కలెక్టర్ మాణిక్య-రాజ్‌కన్నన్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)లోని పలు వార్డులు కలియ తిరిగి గర్భిణులతో మాట్లాడారు. కేసీఆర్ కిట్ పథకం అమలు తీరుపై ఆరా తీశారు. ఆస్పత్రిలో డెలివరీల సంఖ్య పెరిగిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.రాజుగౌడ్ కలెక్టర్‌కు తెలిపారు. డెలివరీలే కాకుండా వేరే సేవలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు సూచించారు. ఎంసీహెచ్‌లో శానిటరీ, సెక్యురిటీ సిబ్బంది విధులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బెడ్ అటెండర్స్, శానిటరీ, సెక్యురిటీ సిబ్బంది విధులు తీరు మారాలని, రోజూ వారి విధులు పర్యవేక్షించాలని, ఆస్పత్రి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూపరిం టెండెంట్ రాజుగౌడ్‌కు సూచించారు. షిఫ్టుల వారిగా సిబ్బంది విధులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పేషెంట్ కేర్ ప్రొవైడర్స్ సరిగా లేరని, వారి సంఖ్య పెంచి రోగులకు సేవలం దించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఐదు బెడ్లకు ఒకరి చొప్పున ఉండేలా చూడాలన్నారు. ఆ తర్వాత ల్యాబ్, ఓపీ విభాగాలను పరిశీ లించారు. పేషంట్లతోపాటు వచ్చే వారికి సీటింగ్స్ అరేంజ్‌మెంట్స్‌తోపాటు వేయింట్ హాల్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్డియాలజీ విభాగ నిర్మాణం పనుల పురోగతిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆస్పత్రిలో కొనసాగుతున్న ఫేస్ లిఫ్టింగ్ పనులను పరిశీలించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు.



ఆస్పత్రిని సందర్శిస్తున్న కలెక్టర్, తదితరులు

పనులు ఆలస్యంగా జరుగుతున్నాయనే విషయాన్ని గమనించిన కలెక్టర్ ఈనెల 26వ తేదీ వరకు ఫేస్ లిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వెల్‌నెస్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రం ప్రారంభ మయ్యే వరకు వెల్‌నెస్ కేంద్రంలో నియమిం చిన 7మంది సిబ్బంది విధులు వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను ఆదేశించారు. వెంటనే వారందరు ఆర్‌ఎంవోకు రిపోర్టు చేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్.గాయత్రీదేవీ, ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.రాజుగౌడ్, ఆర్‌ఎంవో సంగారెడ్డి, జిల్లా క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ రవి, వైద్యులు శశాంక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ



ఎస్పీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్, జనవరి 3 : తెలంగాణా మినిస్టీరియల్ స్టాఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, ఏవో షేక్ హైదర్, ఏఆర్‌డిఎస్పీ సంజీవ్, ఆర్ఐ హరిలాల్, డీపీఓ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సలీం, సంయుక్త కార్యదర్శి సంతోష్ సింగ్, కార్యనిర్వాహక కార్యదర్శి వాల్యా నాయక్, కోశాధికారి సౌజన్య, సూపరింటెండెంట్ సిరాజుద్దీన్, ఎస్‌బి ఎస్ఐ దశరథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీఈ, ఎల్ఈపీ అమలు తీరుపై రాష్ట్ర బృందాల తనిఖీ

- ఈనెల 5,6 తేదీల్లో 54 పాఠశాలల పరిశీలన

సంగారెడ్డి అర్బన్, జనవరి 3 : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ), అభ్యసనాభివృద్ధి కార్యక్రమం (ఎల్ఈపీ) అమలు తీరుపై రాష్ట్ర బృందాలు తనిఖీ చేయనున్నాయి. ఈనెల 5,6 తేదీల్లో జిల్లాలోని 54 పాఠశాలలు తనిఖీ చేయనున్నాయి. 9మంది రాష్ట్ర బృందం సభ్యులు సుమారు 4 నుంచి 6 పాఠశాలలు రోజూ తనిఖీ చేస్తారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ తనిఖీ చేయనున్నారు. సీసీఈ, ఎల్ఈపీ, స్కూల్ బ్యాగుల భారం తగ్గింపు తదితర వాటి అమలు తీరుపై క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా విద్యాశాఖకు నివేదిక అందించనున్నారు.

జిల్లాలో పోలీసు ఉన్నతాధికారుల పర్యటన

- డీజీపీ, ఐజీ పర్యటించే అవకాశం

సంగారెడ్డి అర్బన్, జనవరి 3: జిల్లాలో రెండు రోజుల్లో పోలీసు ఉన్నతాధికారులు పర్యటించనున్నారని తెలిసింది. డీజీపీ మహేందర్‌రెడ్డితో పాటు హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర సంగారెడ్డికి రానున్నట్లు సమాచారం. జిల్లాలో శాంతిభద్రతల పనితీరు, కేసుల పురోగతి, జిల్లాలోని పోలీసుల అధికారులతో సమీక్ష సమావేశం కానున్నట్లు తెలిసింది. అయితే పోలీసు ఉన్నతాధికారుల పర్యటన ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎస్పీ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించినట్లు సమాచారం. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరేడ్ మైదానంలోని హెలిప్యాడ్ దిగేందుకు స్థల పరిశీలన చేసినట్లు ఎస్పీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

సంగారెడ్డి

• పటాన్‌చెరు • అమీన్‌పూర్ • రామచంద్రాపురం • జిన్నారం
• గుమ్మడిదల • అందోలు • పుల్‌కల్ • వట్‌పల్లి • మునిపల్లి • హత్నూర

పటాన్‌చెరు	8121170800
రామచంద్రాపురం	9348444777
జిన్నారం	9391609768
గుమ్మడిదల	9493935957
జోగిపేట	9491177788
పుల్‌కల్	9440495249
వట్‌పల్లి	9948009342
మునిపల్లి	9440521776
హత్నూర	9603366087

‘స్త్రీ విముక్తి కోసం పోరాడిన గొప్ప నేత సావిత్రీబాయి’

పటాన్‌చెరు: మహిళల హక్కులు, స్త్రీవిద్య కోసం సావిత్రీబాయిపూలే జీవితం మొత్తం పోరాడారని పటాన్‌చెరు జడ్పీటీసీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సావిత్రీ పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ సర్పంచ్ రవీందర్, నాయకులు సుగుణ, గోవర్ధన్ రెడ్డి, నిజాముద్దిన్ బాబా, సాయి, కుమార్, షకీల్, దీపక్ గౌడ్, సాయి, డిన్ను పాల్గొన్నారు. సావిత్రీపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సునీత కోరారు. సావిత్రీపూలే జయంతి వేడుకలను బుధవారం బీరంగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు భారతీ, మీన, పద్మ, శ్రీలత, మమత, శివ, లావణ్య, ఉష, శాంతి, సునీత తదితరులు పాల్గొన్నారు.



చిట్కుల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గడీలశ్రీకాంత్‌గౌడ్



తెల్లాపూర్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జిన్నారంలో

జిన్నారం, జనవరి 3: జిన్నారం ప్రభుత్వ కళాశాలలో సావిత్రీబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం బీఎస్పీ పార్టీ నాయకులు పుట్టి భాస్కర్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి చిత్రపటానికి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, లెక్చరర్లు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో

రామచంద్రాపురం, జనవరి 3: తెల్లాపూర్ గ్రామంలో మాజీ చెరువు కట్ట చైర్మన్ వడ్డె నర్సింహులు, దళిత నాయకులు జనార్ధన్ ఆధ్వర్యంలో సర్పంచు మల్లెపల్లి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ సావిత్రీబాయి పూలే 187వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధురి ప్రభాకర్, యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, నాయకులు జి.సాగర్, సత్తయ్య, గద్దర్ నర్సింహ, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హత్నూరలో

హత్నూర, జనవరి 3: దౌల్తాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతే కాకుండా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజయ్య, మండల కార్యదర్శి బక్క రవి, నాయకులు శ్రీనివాస్‌రావు, కిషన్‌రావు, నగేశ్ పాల్గొన్నారు.

రేపు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామచంద్రాపురం, జనవరి 3: వెలిమెల గ్రామంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు తెల్లాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ వి.భూపాల్ రెడ్డి, జేసీ వాసం వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పనగేష్ యాదవ్, ఎంపీపీ యాదగిరియాదవ్, జడ్పీటీసీ రాములుగౌడ్ తదితరులు ప్రారంభోత్సవానికి హాజరౌతారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్ట పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని బుచ్చిరెడ్డి సూచించారు.

అందూర్‌లో ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

జిన్నారం, జనవరి 3: అందూర్‌లో దేవాలయ నిర్మాణానికి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటా శ్రీనివాస్ గౌడ్ లక్షా 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ నాయకులు కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను కలిశారు. భూలక్ష్మిదేవి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా, ఆయన లక్షా50వేల రూపాయలను అందజేసేందుకు ముందుకు వచ్చినట్లు గ్రామ నాయకులు తెలిపారు.

‘హనుమాన్’ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

జిన్నారం, జనవరి 3: మండల కేంద్రం జిన్నారంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశంచారి రూ.2లక్షల విరాళాన్ని అందజేశారు. బుధవారం కిష్టయ్యపల్లిలో జిన్నారం ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటేశంగౌడ్, బుక్క వెంకటేశం, ఆనంద్‌చారి, హన్మంత్‌చారి, నాగులూరి నర్సింలు, ఉప సర్పంచ్ సంజీవ ప్రకాశంచారిని కలిశారు. వారికి ఆలయ పునర్ నిర్మాణ పనుల కోసం రూ.2 లక్షల చెక్కును ప్రకాశంచారి అందజేశారు.

జడ్పీ నిధులతో ‘అభివృద్ధి’

జిన్నారం, జనవరి 3: మండలంలోని నల్తూరు పంచాయతీ పరిధిలోని కొర్లకుంటలో జడ్పీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం స్థల పరిశీలన చేశారు. బుధవారం జడ్పీటీసీ ప్రభాకర్, నాయకులు రవీందర్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, రాజు, పెంటయ్య, లక్ష్మన్, తదితరులు స్థల పరిశీలన చేశారు. స్థానికంగా రూ.1లక్ష 50 వేలు లక్షల నిధులతో భూ గర్భ డ్రైనేజీ పనులను చేపట్టనున్నట్లు ప్రభాకర్ తెలిపారు.



భూ గర్భ డ్రైనేజీకి స్థల పరిశీలన చేస్తున్న జడ్పీటీసీ ప్రభాకర్

‘నీళ్లు లేవంటూ గగ్గోలు పెట్టడం కాదు’

» యాసంగికి నీళ్లిచ్చాం.. చూసి ఆనందించండి » ప్రతిపక్షాలకు బాబూమోహన్ చురక

పుల్‌కల్, జనవరి 3: సింగూరు జలాలు తరలించుకుపోతున్నారంటూ ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం కాదని, యాసంగి సాగుకు నీళ్లిచ్చాం చూసి ఆనందించండని అందోలు శాసన సభ్యుడు బాబూమోహన్ చురకలంటించారు. పుల్కల్, అందోలు మండలాల్లోని 37,500 ఎకరాల ఆయకట్టుకు బుధవారం ఆయన ఎలక్ట్రిక్ మోటారు స్విచ్ ఆన్ చేసి సింగూరు ప్రాజెక్టు వద్ద గల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని కాలువలోకి వదిలారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగూరు జలాలను తరలించుకుపోతున్నారంటూ ప్రతిపక్షాలన్నీ అర్థపర్థంలేని ఆరోపణలు చేశాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. 40 వేల ఎకరాల ఆయకట్టు పరిరక్షణకు ప్రతీ ఏటా 2 టీఎంసీల నీటిని కేటాయించారని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరంటును సరఫరా చేస్తున్నారని అన్నారు. త్వరలో కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు వస్తూనే ఉంటాయని, సింగూరు జలాశయం ఎప్పుడూ నీటితో కళకళలాడుతుందని స్పష్టం చేశారు. స్విచ్ ఆన్ చేసిన అనంతరం జలాలు పైపుల ద్వారా కాలువలోకి ప్రవహించడంతో ముద్దాయిపేట జంక్షన్ వద్ద గంటసేపు ఆగి నీటి ప్రవహాన్ని తిలకించారు.



స్విచ్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే బాబూమోహన్

పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు బాబూమోహన్ టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించారు. శివంపేటలోని ఉన్నత పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, వెంకటకిష్టాపూర్, వెండికోల్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెండికోల్‌లో ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులు అందజేయగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖలకు అందజేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్, సర్పంచులు దేవుని మల్లేశ్వరీగోపాల్, లావణ్యమల్లేశం, ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు డీబీ నాగభూషణం, కమ్రొద్దీన్, ఏసయ్య, చేనేత సహకార సంఘం చైర్మన్ అశోక్, డైరెక్టర్లు శ్రీనివాస్ గౌడ్, అలీం, పీఆర్ ఈఈ వేణుమాధవ్, నీటి పారుదల శాఖ ఈఈ రాములు, డీఈఈ బాల గణేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్‌ముదిరాజ్, కనకారెడ్డి, ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

‘గ్రామాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి’

గుమ్మడిదల, జనవరి 3: గ్రామాల అభివృద్ధికి అందరూ పాటు పడాలని ఎంపీడీవో సుమతి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సురభి నాగేందర్‌గౌడ్, సర్పంచులు ఇందెల సురేందర్‌రెడ్డి, కొమ్ము కిష్టయ్య అన్నారు. బుధవారం గుమ్మడిదల, అనంతారం గ్రామాల్లో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ అభివృద్ధి సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చురుకుగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చిమ్ముల లలిత నర్సింహరెడ్డి, చిమ్ముల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గుమ్మడిదల గ్రామసభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఊట్ల పరిధిలో రూ.కోటి భూ మాయ

జిన్నారం, జనవరి 3: ఊట్ల పంచాయతీ పరిధిలో 859 సర్వే నెంబరులో కోటి రూపాయల విలువైన భూమిని దక్కించుకునేందుకు అదనంగా చేర్చిన భూ విస్తీర్ణాన్ని తొలగించాలని తహసీల్దార్‌కు శివరాజ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. బుధవారం ఊట్ల సర్పంచ్ జింకల శివరాజ్, గ్రామ నాయకులు తహసీల్దార్ శివకుమార్‌ను కలిశారు. ఇటీవల చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో 859 సర్వే నెంబరులో దుర్గమ్మ అనే మహిళ పేరిట ఒక్క ఎకరా 10గుంటల భూమి ఉన్నట్లుగా రికార్డుల్లో నమోదు చేశారని ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరులో మొత్తం 13ఎకరాల 24గుంటల భూమి ఉండగా, వాటికి పట్టాదారులు ఉన్నారని తెలిపారు. సర్వే నెంబరులో లేని అదనపు భూ విస్తీర్ణాన్ని చేర్చారని, ఈ విషయమై గ్రామసభలో చర్చించి రికార్డుల్లో నుంచి తొలగించాలని తీర్మానం చేసినట్లు తహసీల్దార్‌కు వివరించారు. కాగా కోటి రూపాయలు విలువ చేసే భూమిని కబ్జా చేసేందుకు ఓ మాజీ ప్రజాప్రతినిధి ప్రయత్నం చేస్తున్నారని సర్పంచ్ శివరాజ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో అధికారులు స్పందించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ఆధునిక హంగులతో మైనార్టీ షాదీఖానా

–ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 3: పటాన్‌చెరు పట్టణంలో గతంలో నిర్మించిన మైనార్టీ షాదీఖానాను కూల్చివేసి ఆధునిక హంగులతో నూతన భవనం నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రస్తుత షాదీఖానా శిథిలావస్థలో ఉన్నందున పూర్తిగా తొలగించి, నూతనంగా అన్ని వసతులతో విశాలమైన మండపం నిర్మిస్తామన్నారు. బుధవారం ఎమ్మెల్యే జిహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి నూతన భవన నిర్మాణంపై చర్చించారు. త్వరలోనే షాదీఖానా పునర్నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ మోహన్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించిన డీటీడీవో



సిబ్బందితో మాట్లాడుతున్న డీటీడీవో

హత్నూర, జనవరి 3: సిరిపుర గిరిజన బాలుర వసతి గృహాన్ని డీటీడీవో మణెమ్మ బుధవారం సందర్శించారు. వసతి గృహంలో సిబ్బంది, విద్యార్థులు హాజరు రిజిస్ట్రర్లను పరిశీలించారు. ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

విద్యాభివృద్ధికి పాటుపడిన వనిత సావిత్రీబాయి

» ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి రూరల్, జనవరి 3: అణగారిన వర్గాల్లో విద్యాభివృద్ధికి పాటుపడిన విద్యావేత్త, వీర వనిత సావిత్రీబాయి పూలే అని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉన్న సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని ఆమె విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలోనే అందరికీ విద్య అందించాలనే సంకల్పంతో పాఠశాలలను ఏర్పాటు చేసి అందరికీ బోధనలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. సావిత్రి బాయి ఆశయాలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీమాస్ ఫోరం జిల్లా చైర్మన్ అనంతయ్య, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల కృష్ణ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వ





సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉన్న సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజేఏసీ నాయకులు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

హించిన సావిత్రీబాయి పూలే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం జిల్లా కన్వీనర్ జ్ఞానమంజరి, టీమాస్ నాయకులు జయరాజ్, మల్లయ్య, మల్లేశ్వరి, మహబూబ్‌ఖాన్, పూల్‌సింగ్, ప్రకాష్, రాజు, జుబేదాబేగం, సాయికీర్తి, సునీత, అరవింద్, నాగరాజు, గణేష్, లక్ష్మి, పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే 198 వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి టీజేఏసీ నాయకులు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు వీరయ్యయాదవ్, తుల్జారెడ్డి, కృష్ణ , గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షుడు ప్రకాష్‌రాథోడ్, మహిళా అధ్యక్షురాలు సునీత పవార్, ఉపాధ్యాక్షురాలు లక్ష్మీబాయి, తారా క్యాంపస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, బంజార ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రాజురాథోడ్, నాయకులు జ్యోతి, ప్రియాంక, ప్రమీలా, సుజాత, సురేష్, నారయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ ఓకేష నల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు జయరాజ్, కార్యదర్శి రమేష్, నాయకులు దుర్గేష్, దిలీప్, యేసు పాల్గొన్నారు.

కందిలో

కంది, జనవరి 3 : చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాటిపల్లి పాండు డిమాండ్ చేశారు. బుధవారం ఎద్దుమైలారం (ఓడీఎఫ్)లోని ఫౌండరి గేటు వద్ద సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్ ఓబీసీ ఉద్యోగుల సంఘం లైసన్ అధికారి జి.విశ్వనాథం,వర్కింగ్ ప్రెసిడెంట్ జి.యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ వి.రాంనారాయణ, సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.

తారాలో యువతరంగం పోటీలు ప్రారంభం



విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్

సంగారెడ్డి అర్బన్, జనవరి 3: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువతరంగం కార్యక్రమంలో భాగంగా బుధవారం క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, చెస్, అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రాజేంద్రకుమార్, అధ్యాపకులు శంకర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు

సంగారెడ్డి అర్బన్, జనవరి 3: సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులోని అయ్యప్ప దేవాలయం నుంచి అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. శ్రీశైలం గురుస్వామి ఆధ్వర్యంలో పలువురు స్వాములు ఇరుముడి కట్టుకుని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సాగర్, ప్రసాద్ వీర్‌కుమార్, సతీష్ తదితరులు ఉన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై హర్షం

సంగారెడ్డి రూరల్, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా సుంకపాక దేవయ్య, బోయిళ్ల విద్యాసాగర్, కుర్సం నీలాదేవి, ఎం.రాంబాల్‌నాయక్, చిలకమర్రి నర్సింహలను నియమిండం పై హోలియదాసరి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హోలియదాసరి గోపాల్, సంగం నారాయణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

» రూ.20 లక్షల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

సదాశివపేట రూరల్, జనవరి 3: ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 63 మంది లబ్ధిదారులకు గాను రూ 20 లక్షలు సీఎం సహాయనిది ద్వారా ఆర్థిక సహాయం అందించమన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట, సంగారెడ్డి, కంది మండల అధ్యక్షులు



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

గడీల సుధీర్ రెడ్డి, అశోక్, చిల్వరి ప్రభాకర్, కొండాపూర్ ఎంపీపీ విఠల్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని

సంగారెడ్డి అర్బన్, జనవరి 3: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న ఈ.ఎస్. సంజన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించింది. సికింద్రాబాద్ ఆర్ఆర్సీ గ్రౌండ్‌లో ఎలైట్ ఉమెన్ సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఆమె తలపడి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. బంగారు పతకం సాధించిన సంజనను ప్రిన్సిపాల్ బి.రాజేంద్రకుమార్, కోచ్ క్రిష్ణ, అధ్యాపకులు మోహన్‌రావు, జనార్దన్, కరుణాకర్, అధ్యాపక బృందం అభినందించింది.



సంజనను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్

'మోదీ పాలనలో దళితులకు రక్షణ కరువు'

సంగారెడ్డి రూరల్, జనవరి 3: మోదీ పాలనలో దళితులకు రక్షణ కరువైందని టీమాస్ జిల్లా చైర్మన్ అనంతయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే.రాజయ్య విమర్శించారు. దాడులకు నిరసనగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద టీమాస్, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం దాడికి పాల్పడ్డ నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూణె వద్ద దళితులపై మతోన్మాదులు దాడులు చేయడంతో వందల మందికి పైగా గాయపడగా ఒకరు మృత్యువాత పడ్డారని అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత మతోన్మాద దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. దళితులపై దాడులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవరెడ్డి, మహబూబ్, రవి, రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం

» టీమాస్ జిల్లా కమిటీ

సంగారెడ్డి రూరల్, జనవరి 3: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం విస్మరించిందని టీమాస్ జిల్లా నాయకుడు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు విమర్శించారు. సంగారెడ్డి మండలం ఈశ్వరాపురం (ఇస్మాయిల్‌ఖాన్‌పేట) గ్రామంలో టీమాస్ నేతలు బుధవారం సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే తమ బతుకులు మారుతాయని ఎంతో ఆశగా ఎదురు చూసిన అన్ని వర్గాల ప్రజలు నిరాశలో మునిగిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తయినా ఇంత వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేక పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని



మాట్లాడుతున్న జి.సాయిలు

పక్షంలో టీమాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు రాంచందర్, నగేష్, దేవయ్య, సత్తయ్య, గ్రామస్థులు వీరేశం, కృష్ణ, గణేష్, మల్లేశం, సుక్కయ్య, భారతి, పద్మ, మల్లయ్య, లక్ష్మి, వసంత, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ దీక్ష

హత్నూర, జనవరి 3: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఒక్క రోజు దీక్ష చేపట్టారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాటాలు చేస్తున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్తరగళ్ల రాజు, బుచ్చేంద్రమాదిగ, నల్లొల్ల పెంటయ్య నగేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో

సంగారెడ్డి రూరల్, జనవరి 2: చెప్పు, డప్పు కార్మికులకు రూ.2వేల పింఛన్ ఇవ్వాలని కోరుతూ టీఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జేసీ వాసం వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విష్ణు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య పాల్గొన్నారు.



సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో స్వేరోస్ జిల్లా కమిటీ సభ్యుల ద్వారా సన్మానం పొందుతున్న డీఆర్‌డీవో ఏవో మధులత
– సంగారెడ్డి అర్బన్

హలో ఆంధ్రజ్యోతి
ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9493229939, 9703018478
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
8978271844

మీ ప్రాంత సమస్యలను,
మీరు చూసిన విశేషాలను
మా విలేకరులకు
చెప్పేందుకు కాల్ చేయండి.
లేదా సమాచారాన్ని ఈ
నంబర్లకు వాట్సప్ చేయండి

నారాయణఖేడ్	9440133141
మనూరు/నాగల్‌గిద్ద	9440880867
కంగ్టి	9949845583
కల్హేర్/సిర్గాపూర్	9440881345

పాఠశాలకు దారేది?

» నిత్యం అవస్థలు పడుతున్న ఖాజాపూర్ విద్యార్థులు



రహదారి సక్రమంగా లేక పోవడంతో మురుగు కాలువ దాటడానికి కష్ట పడుతున్న విద్యార్థులు

కల్హేర్/సిర్గాపూర్, జనవరి 3: పాఠశాలకు వెళ్లే చిన్నారులు నిత్యం అష్టకష్టాలు పడుతూ మురుగు కాలువను దాటుకుంటూ వెళ్తున్నారు. సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నిత్యం ఇదో సర్కస్‌గా మారింది. పాఠశాల నల్లాల నుంచి వచ్చే వృథా నీటితో పాటు పైనుంచి వచ్చే వర్షపునీరు పాఠశాల వెనుక వైపు నుంచి వెళ్తుంది. ఈ నీటిపై ఎలాంటి కల్వర్టు నిర్మించక పోవడంతో విద్యార్థులు నీటిపై నుంచి దూకుతూ పాఠశాలకు వెళ్తున్నారు. వీరి సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు విద్యనభ్యసించే చిన్నారులు ఈ మురుగు నీటి కాలువను దాటాలంటే నిత్యం కష్ట పడుతూ పాఠశాలకు వెళ్తున్నారు. ఉదయం వెళుతూ, తిరిగి సాయంత్రం ఇంటికి తిరిగి వెళ్లేటప్పుడు చిన్నారులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. పాఠశాల నిర్మాణ సమయంలో బీటీ రహదారి నుంచి పాఠశాల వరకు రహదారి నిర్మించి ఈ నీరు ప్రవహించే చోట కల్వర్టు నిర్మిస్తే ఇబ్బందులు తలెత్తేవి కావని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైన పాఠశాలకు రహదారి నిర్మించి విద్యార్థులు పడుతున్న బాధలు తొలగించాలని ఖాజాపూర్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

నిత్యం ఇబ్బందులు పడుతున్నాం



తాము నిత్యం ఇబ్బందులు పడుతూ పాఠశాలకు వెళ్తున్నాం. నీటి కాలువ దాటాలంటేనే భయమేస్తుంది. పాఠశాలకు వచ్చే సారి. వెళ్లే సమయంలో ఇలా రెండు దఫాలుగా ఇబ్బందులు పడుతున్నాం.

– సంతోష్, 5వ తరగతి విద్యార్థి,

'వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి'

నారాయణఖేడ్, జనవరి 3: ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని తుర్కపల్లి సర్పంచ్ పరమేశ్వర్ కోరారు. బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం బహిరంగ మల విసర్జన జిల్లాగా సంగారెడ్డి జిల్లాను ప్రకటించనుందని అందువల్ల ప్రతి కుటుంబం విధిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. ఇప్పటికే గ్రామంలో 75 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయని మరుగుదొడ్లకు రూ.11 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరవింద్, టీపీ వెంకట్‌రాం రెడ్డి, జ్ఞానేశ్వర్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

'చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి'

నారాయణఖేడ్, జనవరి 3: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని సాధన కోఆర్డినేటర్ రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జుకల్ తండా పాఠశాల విద్యార్థులకు సాధన సంస్థ ఆధ్వర్యంలో రూ.20 వేల విలువ చేసే క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జిబాయి దేవిసింగ్, హెచ్‌ఎం అంజయ్య ఉన్నారు.

'11వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి'

నారాయణఖేడ్, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం 11వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశీనాథ్ జాదవ్ కోరారు. బుధవారం ఖేడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పదో పీఆర్సీ 2013 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చినందున 11వ పీఆర్సీ కమిటీని కూడా 2018 జూలై నుంచి అమలు చేయాలన్నారు. గత పాలకుల తప్పిదం వల్ల రెండు పీఆర్సీలను ఉద్యోగులు కోల్పోయారని అందువల్ల ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని వేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నరేశ్, విఠల్, యాదయ్య, శశికాంత్ ఉన్నారు.

ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కళింగ క్రిష్ణకుమార్

నారాయణఖేడ్, జనవరి 3: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ క్రిష్ణకుమార్ ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికల్లో కళింగ క్రిష్ణకుమార్ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడంపై బుధవారం స్థానిక జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా నాయకులు రామకృష్ణ

నారాయణఖేడ్, జనవరి 3: నారాయణఖేడ్ శివారులోని జూకల్ సమీపంలో గల జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ జిల్లా నాయకులు పత్రి రామకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే రచయిత్రి సంఘ సంస్కర్త అని ఆమె ఆరోజుల్లోనే అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన ధీర వనిత అన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మశ్చేందర్, సుధాకర్, నాగరాజు, ధన్‌రాజ్, గోవింద్, సంగ్రాం పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో

సావిత్రిబాయిపూలే ధీర వనిత అని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ క్రిష్ణకుమార్ అన్నారు. బుధవారం స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి 187వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావు, స్వేరోస్ సురేందర్, మల్లేశం, రాజు, లక్ష్మన్, జగన్, జీవన్, రవికుమార్, దుర్గయ్య, అర్జున్, రవి, రాజేందర్, నర్సయ్య, ఉన్నారు. సందర్భంగా స్వేరోస్ ఆధ్వర్యంలో పలువురు మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు.

మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో

జాతీయ మహిళ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం నారాయణఖేడ్ ఎంపీపీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జనవరి 3ను ప్రభుత్వం జాతీయ మహిళ దినోత్సవంగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ మహిళ ఉపాధ్యాయ ఫోరం బాధ్యులు లావణ్య, పవిత్రవాణి, మంగుబాయి, మమత, దివ్య, లలిత, శోభారాణి, సునిత పాల్గొన్నారు

మనూరులో

మనూరు: మండల కేంద్రమైన మనూరులోని ప్రభుత్వ కళాశాలల్లో సావిత్రిబాయిపూలే జయంత్యోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ హృషికేశ్, ఉపాధ్యాయులు విద్యార్థినులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.

పాదయాత్రతో తిరుపతికి వెళ్లిన భక్తులను సన్మానించిన ఎమ్మెల్యే



ఖేడ్ నుంచి తిరుపతికి పాదయాత్రగా వెళ్లిన భక్తులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జనవరి 3: నారాయణఖేడ్ నుంచి పాదయాత్ర ద్వారా తిరుపతి వెళ్లిన భక్తులకు స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. మారుమూల ప్రాంతంలో ఉన్న నారాయణఖేడ్ నుంచి 19 మంది భక్తులు డి.వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో గత నెల 9న పాదయాత్రగా వెళ్లి వైకుంఠ ఏకాదశి రోజున తిరుమల చేరుకొని స్వామి వారిని దర్శించుకొని రావడంతో ఎమ్మెల్యే వారిని అభినందించారు. నారాయణఖేడ్ ప్రాంతంలో దైవ భక్తి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, తుర్కపల్లి సర్పంచ్ పరమేశ్వర్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాసిత్, జిల్లా నాయకుడు వెంకటేశం, భక్తులు ప్రతాప్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, చెన్‌బసప్ప ఉన్నారు.

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 5న నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థనలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ విజయ్‌కుమార్, ఉన్నారు. పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఏసురెడ్డి, రఘుపటేల్, క్రిష్ణమూర్తి ఉన్నారు.

బస్టాండులో పోలీసుల ఆధ్వర్యంలో శ్రమదానం



ఆర్టీసీ బస్టాండులో శ్రమదానాన్ని ప్రారంభిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నరేందర్

నారాయణఖేడ్, జనవరి 3: నారాయణఖేడ్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. నారాయణఖేడ్ పట్టణంలో అన్ని హంగులతో నిర్మించిన బస్టాండు కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా మారడంతో పరిసరాలన్ని చెత్తాచెదారంతో నిండి పోయాయి. దీంతో రెండు రోజులుగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా బస్సులను బస్టాండులోనే నిలిపి ఉంచేలా చర్యలు చేపట్టడంతో పరిసరాలు శుభ్రంగా లేక పోవడంతో శ్రమదానం చేపట్టారు. బస్టాండులో ప్రయాణికుల సౌలభ్యం కోసం వివిధ కార్యక్రమాలను కూడా పోలీసులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ నరేందర్‌లు మాట్లాడుతూ ప్రయాణికులు రాకపోకలను ఆర్టీసీ బస్టాండు నుంచే కొనసాగించాలని, పట్టణంలో వివిధ ప్రాంతాలకు తిరగడానికి అనువుగా రూ.5తో ప్రయాణించడానికి లోకల్ ఆటోలను ఏర్పాటు చేయించామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్, మార్కెటింగ్ మేనేజర్ పాండు పాల్గొన్నారు.

'సాధించాలంటే ధ్యానించడం అవసరం'

కంగ్టి, జనవరి 3: ధ్యానం చేయడం ద్వారా సాధన సాధ్యమౌతుందని హర్ట్ ఫుల్‌నెస్ ధ్యాన శిక్షకులు నలిని జయంతి, కుమారి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన కంగ్టిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మెడిటేషన్‌పై మూడు రోజుల శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిత్యం ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందన్నారు. దీంతో పని ఒత్తిడి తగ్గి పనులు, నిర్వహణలు సక్రమంగా అమలవుతాయని అన్నారు. పని ఒత్తిడి అధికంగా ఉండే అంగన్‌వాడీ కార్యకర్తలు తప్పకుండా మెడిటేషన్ చేయాలని సూచించారు. ధ్యానం చేసే విధానంపై మూడు రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ పాల్గొన్నారు.

'పరిహారాలు ఇవ్వకుండానే పేదల భూములు తీసుకుంటారా'

నారాయణఖేడ్, జనవరి 3: పేదల భూములకు పరిహారం ఇవ్వకుండానే అసైన్‌మెంట్ భూములను ఏ విధంగా తీసుకుంటారని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాణిక్యం ప్రశ్నించారు. బుధవారం టీమాస్ బృందం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మండలం జూక్కల్‌లోని ఎస్సీ వాడలో ఇంటింటి సర్వేను నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని 28/10 సర్వే నెంబరులో 294 ఎకరాల ప్రభుత్వ భూమి పేదలకు పంపిణీ చేశారన్నారు. ఈ భూమికి సంబంధించి లబ్ధిదారులకు ఎలాంటి పరిహారం ఇవ్వకుండానే ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందన్నారు. జూక్కల్ లబ్ధిదారులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

సీసీరోడ్లు నిర్మించరు.. సమస్యలు తీర్చరు


కొత్తూర్(కె) గ్రామంలో సీసీరోడ్డు లేని ఓ కాలనీ


మురుగుకాల్వలు లేక రోడ్డుపై చేరిన మురుగునీరు

కోహీర్, జనవరి 3: మండల పరిధిలోని ఖానాపూర్ పంచాయతీ పరిధిలో గల కొత్తూర్ (కె) గ్రామంలో సీసీ రోడ్లులేక ఆ గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో 200మీటర్ల సీసీ రోడ్డు తప్ప ఏ ఒక్క కాలనీకి సీసీ రోడ్లు లేవు. ప్రస్తుతం ఆ గ్రామంలో 1,300మంది జనాభా ఉంది. గ్రామం ఏర్పడిన పటి నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క కాలనీకి కూడా సీసీరోడ్లు, మురుగుకాల్వలు నిర్మించలేదు. దీంతో ఆ గ్రామస్థులు కాలనీలలోని రోడ్లు సక్రమంగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్లపైన నీరంతా చేరడంతో వారికి మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ గ్రామంలో దాదాపు 2,000మీటర్ల సీసీరోడ్ల నిర్మాణం అవసరమున్నప్పటికీ ఇప్పటి వరకు కనీసం కొన్ని కాలనీలలోనైనా సీసీరోడ్లు నిర్మించలేకపోవడంపై ఆ గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల విషయం ఇలా ఉంటే మురుగుకాల్వలు లేక పోవడం వలన మురుగునీరంతా రోడ్లపైనే నిలుస్తుంది. దీంతో ఆ గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం గ్రామస్థులు ఎన్నో సార్లు ప్రతిపాదనలు పంపినప్పటికీ ఏ ఒక్క కాలనీకి కూడా సీసీరోడ్లు మంజూరు చేయలేదు. ప్రస్తుతం ఆ గ్రామంలో సీసీరోడ్లు లేకపోవడంతో ద్విచక్రవాహనదారులు గుంతలమయంగా ఉన్న కచ్చ రోడ్లపై అదుపుతప్పి పడిపోయి గాయాలపాలవుతున్నారు. ఇటీవల సజ్జాపూర్ గ్రామానికి మంత్రి హరీశ్‌రావు వచ్చిన సందర్భంగా తమ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని అవి పరిష్కారం కావాలంటే తమ గ్రామాన్ని ఖానాపూర్ పంచాయతీ పరిధిలోంచి తొలిగించి ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని మంత్రికి గ్రామస్థులు విన్నవించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఇప్పటికైనా కొత్తూర్(కె)లో సీసీరోడ్లు, మురుగుకాల్వలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సీసీరోడ్లు లేక ఇబ్బందులు



మండల కేంద్రానికి సమీపంగా ఉన్న తమ గ్రామాన్ని అధికారులెవరూ పట్టించుకోకపోవడానికి గ్రామంలో సీసీరోడ్లు లేని సమస్యనే నిదర్శనం. గ్రామంలోని కాలనీల్లో రోడ్ల పరిస్థితి సరిగా లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నాం. సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదు.

– నర్సిములు, కొత్తూర్ (కె)

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

జహీరాబాద్, జనవరి 3: భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీబాయిపూలే 187వ జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ డివిజన్‌లోని జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో జయంత్యోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని మాణిక్‌ప్రభు పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో జయంత్యోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో జన్మించి అతిపిన్న వయసులో ఉన్నత చదువులు చదివి మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం మహిళా లోకానికే ఆదర్శమన్నారు. అప్పట్లో ఆమె సమాజసేవ కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధీర్‌భండారీ, విశ్వనాథ్‌యాదవ్, అశోక్‌పాటిల్, నాగేందర్, బక్కన్న, అరుణ్, మొగులయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా డీవైపీఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంత్యోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సలీం, మగ్దూం, అభిలాష్, అల్లావుద్దీన్, నవీన్, మోహన్ పాల్గొన్నారు.





పట్టణంలోని మాణిక్‌ప్రభు పాఠశాలలో, కోహీర్‌లోని ఎమ్మార్పీ కార్యాలయం వద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

జహీరాబాద్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: మండలంలోని న్యాల్‌కల్‌తో పాటు, ఆయా గ్రామాల్లో సావిత్రీబాయిపూలే జయంత్యోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా న్యాల్‌కల్‌లోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే చేపట్టిన విజయగాథలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోహీర్‌లో

కోహీర్: మొట్టమొదటి అభ్యుదయురాలు, ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన కోహీర్‌లోని ఎమ్మార్పీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో శంకర్ మాట్లాడుతూ మొట్టమొదటి భారతీయ మహిళా అక్షరాస్యురాలు సావిత్రాబాయి పూలే మహిళల విద్యకోసం ఎంతగానో కృషి చేసిందన్నారు. సావిత్రీబాయి పూలేనుసరించి మహిళలకు విద్యను నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, సుధాకర్, రాములు, తుక్కప్ప, భానుశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాలూకా బీసీ సేన ఆధ్వర్యంలో పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, రాంచందర్ భీంవంశీ, రాజు, బీసీ సేన తాలూకా అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

టీ జాక్ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్ర



బర్దీపూర్ గ్రామంలో టీ జాక్ ఆధ్వర్యంలో రైతు అధ్యయన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఝరాసంగం, జనవరి 3: మండల పరిధిలోని బర్దీపూర్, ఎల్గోయి, చీలేపల్లి గ్రామాల్లో బుధవారం టీ జాక్ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్రలను నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డివిజన్ టీ జాక్ అధ్యక్షుడు మొగుడంపల్లి ఆశప్ప మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుసుకుంటున్నామన్నారు. రైతులు పండించిన పంటలకు మార్కెట్‌లో ఎంతమేర మద్దతుధర లభిస్తుందోనన్న విషయాన్ని, గ్రామాల్లోని ఎంతమంది రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో అందిందనే విషయాన్ని కూడా తెల్సుకుంటున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో టీ జాక్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశం, ఆయా గ్రామాల రైతులు నారాయణ పాల్గొన్నారు.

'క్రీస్తుమార్గంలో నడుచుకోవాలి'

కోహీర్, జనవరి 3: దయామయుడు, కరుణామయుడైన ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జె.గీతారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని మనియార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన దావీదు మహారాజు చరిత్ర బయలు నాటకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. శాంతికి ప్రతిరూపమైన ఏసుక్రీస్తు ఎంతోమంది పేదలకు, అన్యులకు శాంతి సందేశాన్ని అందజేశారన్నారు. క్రీస్తుమార్గంలో నడుచుకున్న వారికి శాంతి సమాధానం కలుగుతుందన్నారు. తాను మిషన్‌స్కూల్‌లో చదువుకున్న రోజుల్లో క్రీస్తు చూపిన మార్గం గురించి తెలుసుకున్నానని తెలిపారు. ఆయన చూపించిన మార్గంలో నడుచుకున్న వారికి అన్ని విషయాల్లో విజయం కలుగుతుందన్నారు. అంతకు ముందు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే జె.గీతారెడ్డికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాంలింగారెడ్డి, నాయకులు రాందాస్, హర్షద్, అడివిరెడ్డి, సాయిలు, శంకర్, మోసీన్, ముర్తుజాపటేల్, ఎంపీటీసీ జగన్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.గీతారెడ్డి

'సంపూర్ణ పారిశుధ్యానికి కృషి చేయాలి'

కోహీర్, జనవరి 3: సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సజ్జాపూర్ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం, సంపూర్ణ పారిశుధ్యంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. బాధ్యతగా మరుగుదొడ్లు లేనివారందరూ తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. అందుకు ప్రభుత్వం రూ.12వేల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచి అడివిరెడ్డి, పాల్గొన్నారు.

'దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామికం'

జహీరాబాద్, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో దీక్షచేస్తున్న మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం అన్నారు. బుధవారం జహీరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలన దొరల పాలనను తలపిస్తోందన్నారు. మందకృష్ణను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. మాదిగలు తగిన సమయంలో ప్రభుత్వానికి బుద్ధిచెపుతారన్నారు. వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రజల సమస్యలను పరిష్కరించాలి'

జహీరాబాద్, జనవరి 3: జహీరాబాద్ పట్టణంలోని 1వ వార్డులో నెలకొన్న సమస్యలతో ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులకు గురవుతున్నారని టీ-మాస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాణిక్ ప్రభు మహెల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా టీ-మాస్ నాయకులు మాట్లాడుతూ మాణిక్‌ప్రభు మహెల్లాలో అంతర్గతరోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, సామూహిక మరుగుదొడ్లు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వార్డు ప్రజల సౌకర్యార్థం సామూహిక మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ వినియోగంలోకి తేకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. అలాగే, వృద్ధాప్య పింఛన్లు, రేషన్‌కార్డులు తదితరాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారని వారు ఆరోపించారు. సమస్యలను పరిష్కరించే వరకు ప్రజల తరుపున ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

భూ మాయాజాలం

- భూముల కొనుగోలులో అప్రమత్తత తప్పనిసరి
- పరిశీలనే ముఖ్యం
- అప్రమత్తతే ఆయుధం

మర్కుక్, జనవరి 3: నివసించేందుకు ఓ ఇల్లు. వృద్ధాప్యంలో ఆసరా కోసం ఓ ఎకరం భూమి ఉండాలనేది ప్రస్తుతం సమాజంలోని సామాన్యుడి కోరిక. చాలీ చాలని వేతనంలో కొంత దాచుకుని చాలా మంది సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నారు. అలాగే ఎంతో కొంత భూమిని కొనుక్కోవాలని ప్రయత్నిస్తారు. తీరా ఆ స్థలం కొన్నాక అది ప్రభుత్వ భూమి లేక పేదలకు కేటాయించిన భూమి అని తెలిసి మోసపోతున్నారు. లక్షలు పెట్టి కొన్న తర్వాత అటు భూమి దక్కగా, ఇటు న్యాయస్థానాల చుట్టూ తిరుగలేక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నవారు. జిల్లాలో ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదుల్లో అధిక శాతం భూ సమస్యలపైనే వస్తున్నాయి. అందుకే భూ మోసాలను అరికట్టి సామాన్య ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం భూ ప్రక్షాళన చేపట్టింది. అయితే భూములకు సంబంధించిన వివరాలపై అవగాహన కలిగి ఉంటే మోసపోకుండా ఉండే వీలుంది. అందుకే భూములకు సంబంధించిన వివిధ దస్త్రాల వివరాలు మీకోసం..

ఈ తొమ్మిది రికార్డులే కీలకం

జిల్లాలో భూములు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నాయి. జిల్లా నుంచే హైదరాబాద్‌కు పూర్తి స్థాయిలో కూరగాయలు ఎగుమతి చేస్తారు. జిల్లా నుంచి ఎక్కువగా సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ తదితర నియోజకవర్గాల పరిధిలో ప్రతి నిత్యం వందల సంఖ్యలో వాహనాల్లో హైదరాబాద్‌కు కూరగాయలు తీసుకెళ్తారు. అలాగే సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల పట్టణాల్లో ఇళ్ల స్థలాల ధరలు అంబరాన్నంటాయి. పట్టణానికి దగ్గరగా ఉండడం వల్ల వ్యవసాయ భూమి ఎకరాకు రూ. 20లక్షల నుంచి రూ. కోటి 50లక్షల వరకు పలుకుతోంది. నివాస స్థలం గజానికి పట్టణాల్లో రూ. 10వేల నుంచి రూ. 60వేల వరకు ఉంది. పెద్ద నోట్ల రద్దు ప్రభావంతో క్రయ విక్రయాలు తగ్గినా.. విలువలు మాత్రం అదే స్థాయిలో ఉన్నాయి. ఈ అనుకూలతను ఆసరాగా చేసుకుంటున్న కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. చాలా సందర్భాల్లో కొనుగోలుదారులకు రెవెన్యూ రికార్డుపై కనీస అవగాహన లేకపోవడంతో చివరకు దళారుల చేతుల్లో మోసపోతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ తొమ్మిది రకాల రికార్డులపై అవగాహన కలిగి ఉంటే భూ మాయాజాలం నుంచి తప్పించుకోవచ్చు.



సేత్వార్

రికార్డులను పరిశీలించే క్రమంలో ముందుగా ప్రధానమైనది సేత్వార్. ఈ రికార్డులో ఒక సర్వే నంబర్‌లోని భూమి అనుభవదారు లేదా ఖాతాదారుడిగా ఒక వ్యక్తి పేరు నమోదై ఉంటే అది పట్టాభూమి అని దీనిని కొనుగోలు చేయొచ్చు. ఒకవేళ వర్గీకరణలో గైరాన్, ప్రభుత్వం, పోరంబోకు, బంచరాయి, శిఖంగా నమోదైతే దీనిని ప్రభుత్వ భూమిగా పరిగణించాల్సి ఉంటుంది. సేత్వార్‌లో ఉన్న అన్ని వివరాలు దాదాపుగా ఖాస్రా పహణీలో ఉంటాయి.

ఖాస్రాపహణీ (1954–55):

ఖాస్రా ఖాతాలో భూమి ఈనాం అయితే దానిని కొనుగోలు చేయాలంటే ఆర్డీవో ఇచ్చిన భూస్వాధీన హక్కు పత్రం తప్పనిసరి.

రక్షణ కేవల్‌దార్ రిజిస్టర్(1951–52):

మనం కొనుగోలు చేసే భూమిలో ఎవరైనా రక్షిత కౌలుదారు ఉన్నట్లు తెలుసుకోవాలంటే రక్షిత కౌలుదారు రిజిస్టర్‌ను, 1951–52ను పరిశీలించాలి.

సీలింగ్ రిజిస్టర్

ఎవరి పేరైనా సీలింగ్ భూమిలో నమోదై ఉంటే, సదరు పట్టాభూమి విస్తీర్ణంలో యజమానికి 60శాతం, కౌలుదారుకు 40శాతం హక్కు ఉంటుంది.

ఆర్ఓఆర్ పహణీ

భూమి ఆర్‌వోఆర్ ద్వారా మార్పిడి జరిగినట్లయితే ఎవరి నుంచి ఎంత కొనుగోలు చేయాలో తెలుసుకుంటే వివాదాల బారిన పడకుండా ఉంటాము.

ఆర్‌వోఆర్ అనంతరం పహణీ

ఆర్‌వోఆర్ అయిన పిదప భూ గరిష్ఠ పరిమితికి మించి ఉన్న మిగులు భూముల వివరాలను సీలింగ్ రిజిస్టర్‌లో పొందుపరుస్తారు. భూమి కొనుగోలు చేసిన సర్వే నంబర్ ఇందులో ఉంటే ఆ సంఖ్యలోని ఎంత విస్తీర్ణం ప్రభుత్వానికి ఇచ్చారో తెలుసుకోవాలి. సీలింగ్ భూమిని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయకూడదు.



ప్రస్తుత సంవత్సర పహణీ

ఆర్‌వోఆర్ పూర్తయిన తర్వాత ప్రస్తుత సంవత్సరం కొత్త పహణీని పరిశీలించాలి. అందులో పట్టాదార్ కాలమ్‌లో పేరు నమోదై ఉందా లేదా తెలుసుకోవాలి. ఆర్‌వోఆర్‌తో పాటు మిగతా పహణీల్లో ఒక భూమికి సంబంధించి పట్టాదారు, అనుభవదారు రెండూ ఒకే వ్యక్తి ఉండాలి. వేర్వేరు ఉన్నట్లయితే అలా ఎందుకు వచ్చిందో ఆరా తీయాలి.


22(ఎ) రిజిస్టర్

స్టాంప్‌ల రిజిస్ట్రేషన్ చట్టం– 1908లోని 22(ఎ) సెక్షన్ ప్రకారం నిషేధిత జాబితాలో భూములు ఉంటే వాటిని కొనుగోలు చేయకూడదు. ప్రభుత్వ భూములతో పాటు ప్రభుత్వ అవసరాల కోసం సేకరించిన భూములు, పేదలకు కేటాయించిన భూములు ఇందులో పొందు పరుస్తారు.

ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్(ఈసీ):

ఒక సర్వే సంఖ్యలోని భూమికి సంబంధించిన క్రయ విక్రయాలు, పూర్తి వివరాలు ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్(ఈసీ) ద్వారా తెలుసుకోవచ్చు. మీసేవా కేంద్రాల్లో వీటిని పొందవచ్చు. చట్ట ప్రకారం కొనుగోలు చేస్తే ఆయా వివరాలు ఈసీలో నమోదవుతాయి.

అప్రమత్తతతో కొనుగోలు చేయాలి



భూమి కొనుగోలు చేసేటప్పుడు వివరాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి. ఖాస్రా పహణీతో పాటు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాకే భూమిని కొనుగోలు చేయాలి. ప్రస్తుతం రెవెన్యూ సర్వే పూర్తయితే భూములకు సంబంధించి గతం కంటే మెరుగైన రికార్డులు అందుబాటులోకి రానున్నాయి. సేత్వార్, ఖాస్రా పహణీతో పాటు అందుబాటులో ఉన్న పాత రికార్డు, ఆన్‌లైన్ పహణీ, సర్వే నంబర్ల రిజిస్టర్, 1బీ రిజిస్టర్ వంటి వాటిని పరిశీలించుకోవాలి. కొనుగోలుదారులు సంబంధిత రెవెన్యూ అధికారుల వద్ద వివరాలు పరిశీలించాకే కొనుగోలు చేస్తే ఇబ్బందులు ఉండవు.

– రవీందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు,

ఆత్మ పనితీరు అంతంతమాత్రమే!

- అన్నదాతలకు అవగాహన కల్పించడంలో విఫలం
- ఉత్తమ రైతులకు ప్రోత్సాహం కరువు
- సిబ్బంది నియామకంలోనూ నిర్లక్ష్యం

దుబ్బాక: జిల్లాలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) రైతులకు అవగాహన కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నదనే ఆరోపనులున్నాయి. తగిన నిధులను కేటాయించాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరించడంతో వీటి వల్ల రైతులకు ఉపయోగం చేకూరడంలేదు. సిద్దిపేట జిల్లాలో ఐదు ఏడీఏ కార్యాలయాలున్నాయి. కానీ వీటి పరిధిలో కేవలం మూడు కమిటీలను మాత్రమే నియమించారు. సీఎం నియోజకవర్గం గజ్వేల్, ములుగు ఏడీఏ పరిధిలో కమిటీల నియామకం చేపట్టలేదు. నియమించిన చోట కూడా ఆత్మకమిటీల పనితీరు అంతంతమాత్రమే. ప్రభుత్వం ఇప్పటి వరకు జిల్లాకు రూ. 30 లక్షల నిధులు విడుదల చేయాల్సి ఉండగా, కేవలం రూ. 8లక్షలు మాత్రమే విడుదల చేసింది. రెండేళ్లుగా నిధులు సక్రమంగాఅందకపోవడంతో సకాలంలో రైతులకు అందించాల్సిన సాంకేతిక పరిజ్ఞానం అందడంలేదు.



ఆత్మ డివిజన్ కార్యాలయం

తూతూ మంత్రంగానే కార్యక్రమాలు

జిల్లాలోని ఐదు ఏడీఏ కార్యాలయాల పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను తూతూ మంత్రంగానే కానిచ్చేశారు. రైతులను వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి కొత్త వంగడాలను, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలి. ఇందుకోసం రైతుల ఎంపిక కూడా రాజకీయ కోణం నుంచే సాగుతున్నదనే విమర్శలు లేకపోలేవు. రైతుల క్షేత్ర పర్యటనల కోసం ఇప్పటివరకు రూ. 2లక్షల 61వేలు వెచ్చించినా సామాన్యరౌతుకు ప్రయోజనం లేదు. మూడు వందల మందిని క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్లినట్లుగా అధికారులు తెలుపుతున్నారు.

ఉత్తమ రైతులకు ప్రోత్సాహం కరువు

ఏటా ఉత్తమ రైతులను ఎంపిక చేసి అవార్డులను అందించాలి. కానీ ఇంతవరకు ఎంపిక ప్రక్రియ కూడా చేపట్టలేదు. నూతన పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడిని సాధిస్తున్న రైతులకు ప్రోత్సాహం కూడా అందించడంలేదు. బిందు సేద్యం ద్వారా వరి సాగు చేస్తున్న దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన మోనగారి రమేష్‌ను రాష్ట్ర స్థాయి అధికారులు అభినందించినప్పటికీ, ప్రభుత్వ ప్రోత్సాహం శూన్యంగానే మిగిలింది. శ్రీవరి ద్వారా నాలుగేండ్లుగా అధిక దిగుబడి సాధిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ కట్కూరి రాంచంద్రాన్ని కనీసం క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్లిన దాఖలాలు లేవు. ఇలా అన్ని గ్రామాల్లో అధిక దిగుబడులు సాధించే రైతులకు క్షేత్రస్థాయి పర్యటనలు, ఈనామ్ సదస్సులు, రైతు శిక్షణలు, బ్లాక్‌లెవల్ సమావేశాలు, పామ్‌స్కూల్ అవగాహనలు, రైతు విజ్ఞాన యాత్రలు నిర్వహించలేదు. ఏటా కొంతమంది సన్నకారు రైతులను ఎంపిక చేసి వారికి ఎరువులు, పురుగుల మందులు, సేంద్రియ ఎరువులను అందించాలి. రూ. 1,300 రాయితీ కల్పించాలి. కానీ ఈ రాయితీ కూడా అర్హులకు అందడంలేదు.



సిబ్బంది కొరత

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన సిబ్బంది కొరత జిల్లాను పట్టి పీడిస్తున్నది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సిబ్బందిని నియమించారు. కానీ సిద్దిపేట జిల్లాలో మాత్రం నియమాకానికి గ్రహణం పట్టింది. ఇద్దరు బ్లాక్‌లెవల్ టెక్నికల్ మెనేజర్లు, మరో తొమ్మిది మంది అసిస్టెంట్ టెక్నికల్ మెనేజర్ల నియామకం పెండింగ్‌లో ఉంది. ఇక సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు రావడంలేదు.

దంచినా, రుబ్బినా.. ఎంతోమేలు!

- పిండి రుబ్బితే పరిపూర్ణ వ్యాయామం
- వంటకాల రుచులే వేరు
- గ్రామాల్లో ఇప్పటికీ వాడకం.. అందుకే రోగాలకు దూరం
- పట్టణాలలో శుభ కార్యాలకే పరిమితమైన ఇసుర్రాళ్లు



ఇసురరాయిలో వేసి పప్పును ఇసురుతున్న లక్ష్మి

గుమ్మడిదల: రోలు, రుబ్బురోలు, ఇసుర్రాయి వీటి పేర్లు ఈ తరం పిల్లలకు కొంతమందికే తెలుసు. గతంలో ఇవి ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేవి. ప్రస్తుతం మహిళలు వీటిని ఉపయోగించడం చాలా అరుదు. ఎందుకంటే వీటి బదులుగా మార్కెట్‌లో మిక్సీలు, గ్రైండర్లు లభిస్తున్నాయి. వీటిని ఉపయోగించి శారీరక శ్రమలేకుండా పనిని సులభంగా పూర్తి చేస్తున్నారు. ఒకప్పుడు గారెల పిండిని రుబ్బురోలుతో రుబ్బేవాళ్లు. ఇప్పుడు గ్రైండర్‌లో వేసి స్విచ్ ఆన్ చేస్తున్నారు. దోషల పిండి కోసం రోలును ఉపయోగించేవారు. ఈ ఆధునిక యుగంలో మిక్సీని వాడుతున్నారు. కానీ కొన్ని మారుమూల గ్రామాల్లో మాత్రం రోలు, రుబ్బురోలు, ఇసుర్రాయి నేటికీ వాడుకలో ఉన్నాయి. వీటితో రుబ్బిన పిండితో చేసిన వంటల రుచి గ్రైండర్ పిండితో చేసిన వంటకాల కంటే ఎంతో మెరుగ్గా ఉంటుందంటున్నారు పెద్దలు. గతంలో మహిళలు వంట చేసిన తర్వాత మరుసటి రోజు కోసం రోలు, రుబ్బురోలు, ఇసుర్రాయితో కుస్తీ పట్టి పిండి సిద్ధం చేసేవారు. ఆ రోజుల్లో మహిళలు ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా వ్యాయామం చేసేవారు కాదు. ఎందుకంటే వీటితో గంట పని చేస్తే అదే వ్యాయామం. పూర్వపు రోజుల్లో వడ్లను రోకలితో దంచి బియ్యాన్ని తీసేవారు. అంతేకాదు పసువు, ధనియాల పొడి.. ఒక్కటేమిటి అన్ని పొడులను మహిళలే సమకూర్చుకునేవారు. కానీ ఇప్పుడు ఆధునిక పరికరాలు మహిళల బారాన్ని తగ్గించాయి. దీంతో పాటు అనారోగ్య సమస్యలను తెచ్చిపెట్టాయి. అందుకే పొద్దున లేవగానే వ్యాయామాలు చేస్తూ అనేక పాట్లు పడాల్సి వస్తుంది. పట్టణాల్లో రోలు, ఇసుర్రాళ్లు శుభకార్యాల్లో మాత్రమే దర్శనమిస్తున్నాయి. పాత పనిముట్లను ఉపయోగిస్తే ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం అవసరం లేదని కొందరు వైద్యులు చెబుతున్నారు. వీటిని ఉపయోగిస్తే శరీరంలోని అనవసర కొవ్వులు కరిగిపోయి ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు సూచిస్తున్నారు.



రోలులో వడ్లను దంచుతున్న నవనీత, కలమ్మ



రోలులో మిరప పచ్చడి చేస్తున్న పద్మ

మా అమ్మ చేసే పచ్చడి రుచి అమృతంలా ఉండేదని ఇప్పటి నాన్నలు తన పిల్లలతో చెప్తుంటారు.. కొందరు బామ్మలు వృద్ధాప్యంలోనూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు.. ఎందుకంటే గతంలో అందరు తల్లులు పిండి రుబ్బడానికి రుబ్బురోళ్లను, పిండి దంచడానికి రోలు, రోకలిని వాడేవారు. అందుకే వంటలు ఎంతో రుచిగా ఉండేవి. అంతేకాదు ఏ వ్యాయామం చేయకుండానే మహిళలు ఆరోగ్యంగా ఉండేవారు.



అతుక్కుపోతే అంతే!

- పుస్తకాల పురుగులూ.. మీ కళ్లు జర జాగ్రత్త
- రెప్పవాల్చకుండా చదివితే అనర్థాలు తప్పవంటున్న నిపుణులు
- కంటికి పుస్తకానికి మధ్య అడుగు దూరం తప్పని సరి

అక్కన్నపేట, జనవరి 3: పరీక్షలకు సిద్ధమవుతున్నారా? రెప్ప వాల్చకుండా చదివేస్తున్నారా.. విద్యార్థులు జర భద్రం. విశ్రాంతి లేకుండా అదే పనిగా చదువులో మునిగితే కళ్లకు ప్రమాదమంటున్నారు నేత్ర వైద్య నిపుణులు. ఇందు కోసం పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



పుస్తకాలతో కుస్తీ

పరీక్షల సీజన్ కావడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. రాత్రి 12 గంటల దాకా అదే పనిగా చదివేస్తున్నారు. కానీ రెప్ప వాల్చకుండా చదువుతుంటే కంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని నేత్ర వైద్యులు హెచ్చరిస్తున్నారు.

40శాతం మందికి సమస్యలు

చాలా మంది విద్యార్థులు చదువుకునేటప్పుడు ఎలాంటి జగ్రత్తలు తీసుకోవడంలేదు. ఫలితంగా చిన్న వయస్సులోనే కంటి సమస్యలు, తలనొప్పి బారిన పడుతున్నారు. దాదాపు 40శాతం మంది కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. తమ వద్దకు వచ్చే ప్రతి పది మంది పిల్లల్లో నలుగురికి పైగా కంటి సమస్య లున్న వారేనని నేత్ర వైద్యులు పేర్కొంటున్నారు. చాలా మంది విద్యార్థులు కంటికి విశ్రాంతి ఇవ్వడం లేదని, దీనివల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదముందని వారు హెచ్చరిస్తున్నారు.

అచ్చు సక్రమంగా ఉందా?

పాఠ్యపుస్తకాల్లో అక్షరాలు సక్రమంగా ముద్రించకపోతే కళ్లపై ఒత్తిడి పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. శరీరంలో తగినంత రక్తం లేక పోయినా నేత్రాలపైనే ప్రభావం చూపుతుందంటున్నారు. ప్రతి విద్యార్థి చదివేటప్పుడు 30 నిమిషాలకోమారు విశ్రాంతి తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి భయటపడొచ్చని సూచిస్తున్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 8 గంటలు నిద్ర పోవాలని లేకపోతే కంటి సమస్యలు తప్పవంటున్నారు. అంతే కాకుండా ఏడాదికి ఒక్కసారి పిల్లల నేత్రాలను తప్పనిసరిగా పరీక్షించుకోవాలని సూచిస్తున్నారు. పౌషకాహర లోపం వల్ల కూడా దృష్టి మందగిస్తుందని స్పష్టం చేస్తున్నారు.



జాగ్రత్తలు తప్పనిసరి

- కంటికి, పుస్తకానికి మధ్య కనీసం అడుగు దూరం ఉండాలి.
- వెలుతురు సరిగ్గా లేని గదుల్లో చదవొద్దు.
- ప్రతి నిమిషానికి 12 నుంచి 15 సార్లు కంటి రెప్పలు కొడుతుండాలి.
- పుస్తకంపై నీడ పడకుండా జాగ్రత్త తీసుకోవాలి
- కళ్లపై కాకుండా పుస్తకం పైనే వెలుతురు ఉండేలా చూసుకోవాలి.
- సరైన క్రమంలో కూర్చుని మాత్రమే చదవవాలి.
- పడుకుని గాని, అటు, ఇటు తిరుగుతూ గాని చదివితే సమస్యలు తప్పవు
- కంప్యూటర్‌లో చదివే వారు చాలా జాగ్రత్త ఉండాలి. స్క్రీన్ బ్రైట్‌నెస్ తక్కువగా పెట్టుకోవాలి. స్క్రీన్ కళ్లకు సుమారు అడుగు దూరంలో ఉండాలి.
- కంటి అద్దాలు తీసి చదవొద్దు.
- పండ్లు, పాలు, ఆకు కూరల్లాంటి పౌష్టికాహారం తీసుకోవాలి.
- నిరంతరం చదవకుండా అప్పుడప్పుడూ కాస్త విశ్రాంతి తీసుకోవాలి.
- ప్రతి ఒక్కరికీ 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంపాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



32. **లైబిరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
